జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

NIZAMABAD EDITION

నిజామాబాద్ | శుక్రవారం 22 మే 2026 | సంపుటి : 16 | సంచిక : 106 | పేజీలు : 8 | వెల : 1/-

RNI No. TELTEL/2010/35558

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పుర్ణిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from NIZAMABAD, WARANGAL, RANGAREDDY, KAMMAM, NALAGONDA http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు

9440231967, 7989694528



# రైతుల నెత్తిన పిడుగు

- భారీగా ఎరువుల ధరలు పెంచేసిన కంపెనీలు
- బస్తాకు రూ.150 నుంచి రూ.400 వరకు భారం
- సీజన్ ఆరంభానికి ముందే పెంపుదల
- ఇంకా పెరుగుతాయంటున్న డీలర్లు
- ఆందోళన చెందుతున్న అన్నదాతలు

కష్టాలతో 'సాగు'తున్న అన్నదాతలపై మరో పిడుగు పడింది. రసాయన ఎరువుల ధరల పెంపుతో మరింత భారం పడనుంది. సర్కారు నిర్లక్ష్యంతో వడ్లు, మక్కలు, జొన్నలు అమ్ముకోలేక, అకాల వర్షాల నుంచి పంటలను కాపాడుకోలేక రైతులు ఇప్పటికే సతమతమవుతున్నారు. ఇదే సమయంలో కోటి ఆశలతో వానాకాలం సాగుకు సమాయాత్తమవుతున్నారు. ఈ నేపథ్యంలో కేంద్రం ఎరువులపై ధరల మోత మోగించింది. ఫలితంగా ఒక్కో బస్తాపై రూ.150 నుంచి రూ.400 దాకా బాదడంతో రైతులపై పెనుభారం పడనుంది. రానున్న రోజుల్లో మరింత పెరిగే అవకాశముందని డీలర్లు చెబుతుండడం అన్నదాతలను కలవరపాటుకు గురి చేస్తున్నది

నిజాంసాగర్, మే 19: వానకాలం సాగుకు సన్నద్ధమవుతున్న రైతులకు కేంద్ర ప్రభుత్వం షాక్ ఇచ్చింది. ఎరువులపై ధరల మోత మోగించింది. ఒక్కో బస్తాపై రూ.150 నుంచి రూ.400 వరకు పెంచేసింది. ఇప్పటికే పెరిగిన ధరలు అమల్లోకి రాగా, త్వరలో మరోసారి వడ్డన తప్పదని డీలర్లు చెబుతుండడం ఆందోళన కలిగిస్తున్నది. - మిగతా 2లో

## ఎల్లారెడ్డిపల్లి గ్రామంలో మహిళా సంఘం భవనానికి ముగ్గు కార్యక్రమం



- మహిళా సాధికారతకు మరో ముందడుగు
- సీఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే మదన్‌మోహన్‌కు మహిళా సంఘ సభ్యుల ప్రత్యేక కృతజ్ఞతలు
- గ్రామ నడిబొడ్డున స్థలం కేటాయించిన సర్పంచ్ గోదావరి నరేందర్ గౌడ్‌కు గ్రామ ప్రజల అభినందనలు
- మహిళల అభివృద్ధే గ్రామాభివృద్ధికి పునాది అని వ్యాఖ్యలు

4

## మండుతున్న ఎండలు

- భానుడి ప్రతాపంతో పెరుగుతున్న ఉష్ణోగ్రతలు
- నిప్పుల కొలిమిలా పగటి పూట వాతావరణం
- ఇండ్ల నుండి బయటికి రావడానికి జంకుతున్న జనం
- ధగ ధగతో నిర్మానుష్యంగా మారుతున్న వీధులు
- వేసవి తాపంతో అల్లాడుతున్న ప్రజలు

4



## కోనేరు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత సైకిళ్ల అందజేత...



**రుద్రూర్, మే 21 (ప్రజా జ్యోతి)** : బాన్సువాడ నియోజకవర్గంలోని అన్ని మండలాలలో జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో చదివి 10 వ తరగతిలో మండల్ టాపర్ గా వచ్చిన విద్యార్థిని, విద్యార్థులకు కోనేరు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సైకిల్స్ పంపిణీ చేశారు. ఇందులో భాగంగా రుద్రూర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో పదవ తరగతిలో మండల్ టాపర్ గా నిలిచిన విద్యార్థి అద్నాన్ కు గురువారం కోనేరు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సైకిల్ ను అందజేశారు. అనంతరం విద్యార్థి తండ్రి ఎండి నసీమ్ ఉద్దీన్ కు శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కోనేరు చారిటబుల్ ట్రస్ట్ బృందం మార్కెల్లి ప్రకాష్ పటేల్, సున్నం సాయిలు,వడ్ల శేఖర్,ప్రశాంత్ గౌడ్, కటిక రామ రాజు, బోజిగొండ అనిల్, రాజేష్ బాబు,ఏముల నవీన్, ఆలపాటి హరికృష్ణ, గోవురు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ కూలీలకు మజ్జిగ పంపిణీ చేసిన సర్పంచ్..



**రుద్రూర్, మే 21 (ప్రజా జ్యోతి) :** రుద్రూర్ మండలంలోని చిక్కడపల్లి గ్రామంలో ఉపాధి హామీ పనులు చేస్తున్న కూలీలకు గ్రామ సర్పంచ్ మచ్చురి రమేష్ మజ్జిగ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ రమేష్ ఉపాధి హామీ కూలీలతో మాట్లాడుతూ.. ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకుని కూలీల ఆరోగ్య రక్షణ కోసం మజ్జిగ పంపిణీ చేసినట్లు పేర్కొన్నారు. వేసవి కాలంలో ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కళ్యాణ్, వార్డు మెంబర్లు జల్ల సాయిలు, కుర్మరాజు, బెగరి గోపి, సావిత్రి, పద్మ, జ్యోతి, మంజుల, ఫీల్డ్ అసిస్టెంట్ సాయిలు, గ్రామ పెద్దలు, ఉపాధి హామీ కూలీలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## రైతుల నెత్తిన మరో పిడుగు

యాసంగి సీజన్ పూర్తి కాకముందే ఎరువుల కంపెనీలు ధరలు పెంచేశాయి. ఇప్పటికే సమస్యలతో సతమతమవుతున్న అన్నదాతలకు ఇది మరింత ఇబ్బందికరంగా మారింది. ఓవైపు ధాన్యం కొనుగోళ్లు సక్రమంగా జరుగక పోవడం, జొన్నల కొనుగోళ్లు ఇప్పటికీ ప్రారంభం కాకపోవడం, మక్కలు కొనేవాళ్లు దిక్కులేక పోవడంతో రైతులు తీవ్రంగా సతమతమవున్నారు. మరోవైపు అకాల వర్షాలు వెంటాడుతుండడంతో వారి కష్టాలు మరింత రెట్టింపయ్యాయి. ఈ నేపథ్యంలో ఎరువుల ధరల భారం మీద పడడంతో అన్నదాత ఆగమవుతున్నాడు.

ఏడాదిలో నాలుగుసార్లు మోత..

ఎరువుల కంపెనీలు ఇష్టానుసారం ధరల మోత మోగిస్తున్నాయి. గత వానకాలం సీజన్ నుంచి ఇప్పటివరకు.. ఏడాది కాలంలో కాంప్లెక్స్ ఎరువుల ధరలను ఏకంగా నాలుగు సార్లు పెంచాయి. వివిధ రకాల ఎరువుల బట్టి బస్తాపై రూ.150 నుంచి రూ.400 వరకు పెరిగాయి. అంతేకాదు, అంతర్జాతీయ సంక్షోభాలు, సరఫరా సమస్యల కారణంగా మరోసారి పెంచేందుకూ సన్నాహాలు చేస్తున్నాయి. వారం, పది రోజుల్లో బస్తాపై అదనంగా రూ.150 నుంచి రూ.300 వరకు పెరిగే అవకాశముందని ఫర్టిలైజర్ షాపుల నిర్వాహకులు చెబుతున్నారు.

## మండల టాపర్‌కు సైకిల్ బహుమతి



యువతకు క్రికెట్ కిట్లు అందజేత బాన్సువాడ ఆర్సి, మే 21, ప్రజా జ్యోతి:
బీర్కూర్ మండల కేంద్రంలో విద్యార్థుల ప్రతిభను ప్రోత్సహిస్తూ, యువతలో క్రీడాస్ఫూర్తిని పెంపొందించే కార్యక్రమం గురువారం ఘనంగా నిర్వహించారు. పదవ తరగతిలో మండల టాపర్‌గా నిలిచిన సున్నం సాయిలు కుమారుడు సుశాంత్‌కు కోనేరు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సైకిల్‌ను బహుమతిగా అందజేశారు. ఈ కార్యక్రమానికి ఎన్నారై కోనేరు శశాంక్ సహకారం అందించారు. బీర్కూర్ గ్రామ సర్పంచ్ అరిగే ధర్మతేజ చేతుల మీదుగా సుశాంత్‌కు సైకిల్ అందజేయగా, గ్రామ యువతకు రెండు క్రికెట్ కిట్లను కూడా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ ధర్మతేజ మాట్లాడుతూ విద్యార్థులు పోటీ భావనతో చదివి ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు. కష్టపడి చదివిన వారికి సమాజంలో ప్రత్యేక గుర్తింపు లభిస్తుందని అన్నారు. అలాగే యువత క్రీడల్లోనూ రాణించి గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు ప్రకాష్ పటేల్, వేముల నవీన్, ఆలపాటి హరికృష్ణ, గోవుర్ రమేష్, కృష్ణ, రాజు, మహేష్, తరుణ్, నాగు, సున్నం సాయిలు తదితరులు, యువకులు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక జిల్లా స్థాయి సమావేశం 22 న

ప్రజా ప్రతినిధులు , పాత్రికేయ మిత్రులు
జిల్లా అధికారులు తదితరులను ఆహ్వానించిన జిల్లా కలెక్టర్




**కామారెడ్డి ప్రతినిధి మే 21. (ప్రజాజ్యోతి) తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా** నిర్వహిస్తున్న "ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక" కార్యక్రమంలో భాగంగా జిల్లా స్థాయి సమావేశం నేడు నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ తెలిపారు. ఈ సమావేశం నేడు ఉదయం 10.00 గంటలకు కామారెడ్డి పట్టణంలోని సత్య కన్వెన్షన్ హాల్‌లో జరుగుతుందని పేర్కొన్నారు. జిల్లాలో అమలవుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజా సంక్షేమ పథకాల పురోగతి, 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక అమలు తదితర అంశాలపై సమీక్ష నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు, పాత్రికేయ మిత్రులు, శాఖల సిబ్బందినీ ఆహ్వానిస్తూ ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కలెక్టర్ సూచించారు.

## సబ్ సెంటర్ ఆకస్మిక తనిఖీ

-- డాక్టర్ సురేష్



**రామారెడ్డి మే 21(ప్రజా జ్యోతి)** మెడికల్ ఆఫీసర్ డా. ఎం. సురేష్ అడ్లూర్ ఎల్లారెడ్డి సబ్ సెంటర్‌ను ఆకస్మికంగా సందర్శించారు. అన్ని ఆరోగ్య పారామీటర్ పైన సమీక్ష నిర్వహించారు. విధుల టైమ్‌టేబుల్‌ను సక్రమంగా నిర్వహించాలని సూచించారు.
హైపర్‌టెన్షన్, మధుమేహం, కేసుల స్క్రీనింగ్ 100% పూర్తి చేయాలని ఆదేశించారు.
వేడి కారణంగా వచ్చే అనారోగ్యాల పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎంఎస్, ఆశా కార్యకర్తలు, మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## ఆసుపత్రికి వచ్చే ప్రజలకి ఎలాంటి ఇబ్బందులు కలగకూడదు

- కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి



**కామారెడ్డి ప్రతినిధి మే 21. (ప్రజాజ్యోతి)** కామారెడ్డి నియోజకవర్గ పరిధిలోనీ దోమకొండ మండల కేంద్రంలో ఉన్న ప్రభుత్వ దవాఖాన ఆవరణలో నిర్వహించిన హెచ్ డి సి ( హాస్పిటల్ డెవలపెంట్ కమిటీ) సమావేశంలో కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా వైద్యులు మరియు ఆసుపత్రి అధికారులతో మాట్లాడుతూ ఆసుపత్రికి వచ్చే ప్రజలకి ఎలాంటి ఇబ్బందులు కలగకూడదు అని, పేద వారు మాత్రమే ప్రభుత్వ దవాఖాన కి వస్తారు కాబట్టి వారికి అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలని, అత్యవసరం అయితే తప్ప రోగులు జిల్లా కేంద్రానికి పోకుండా సేవలు అందించాలి అని అన్నారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో నెలకొన్న సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా ప్రస్తుతం ఉన్న సమస్యలు పరిష్కారం కోసం ప్రయత్నం చేస్తానని హామీ ఇచ్చారు.

## ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందజేత



**రామారెడ్డి మే 21(ప్రజా జ్యోతి)** రామారెడ్డి మండల కేంద్రంలోని మద్దికుంట గ్రామంలో ఉపాధి హామీ పనులు జరుగుతున్న నేపథ్యంలో ఉపాధి హామీ కూలీలకు ఎండ వేడిమి నుండి ఉపశమనం కొరకు గ్రామ సర్పంచ్ మనిషా రామస్వామి, ఆశ వర్కర్లు, ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందజేయడం జరిగింది.

## స్పోర్ట్స్ డేలో స్వర్ణం సాధించిన జనగామ రోహిత్ రెడ్డి



**కామారెడ్డి ప్రతినిధి మే 21. (ప్రజాజ్యోతి)** తెలంగాణ ప్రభుత్వ ప్రతిష్టాత్మక "99 రోజుల కార్యాచరణ ప్రణాళిక -- యువజన వారోత్సవాలు"లో భాగంగా జిల్లా యువజన మరియు క్రీడల శాఖ ఆధ్వర్యంలో కామారెడ్డి జిల్లాలో స్పోర్ట్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా యువజన మరియు క్రీడల అధికారి (డీవైఎస్‌వో) రంగ వెంకటేశ్వర్ గౌడ్ హాజరై క్రీడాకారులను ఉత్సాహపరిచారు. అలాగే జిల్లా యోగా అసోసియేషన్ అధ్యక్షుడు యోగా రాంరెడ్డి ప్రత్యేక అతిథిగా పాల్గొన్నారు. క్రీడా పోటీల్లో యువత ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను చాటుకున్నారు. జనగామ రోహిత్ రెడ్డి స్వర్ణ పతకం సాధించి ప్రత్యేక ప్రతిభ కనబరిచారు. విజేతలకు పతకాలు అందజేసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ, యువత క్రీడలను జీవితంలో భాగంగా చేసుకుని శారీరక, మానసిక దృఢత్వాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. పతక విజేతలందరికీ అభినందనలు తెలిపారు.

## ఘనంగా రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలు



**కామారెడ్డి ప్రతినిధి మే 21. (ప్రజాజ్యోతి)** జిల్లా కేంద్రంలోని నిజాం సాగర్ చౌరస్తా ప్రాంతంలోని రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన మున్సిపల్ చైర్ పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్. ఈ సందర్భంగా వర్ధంతిని పురస్కరించుకుని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు, వారి సహాయకులకు భోజన ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఇప్ప ఉమారాణి శ్రీనివాస్ మాట్లాడుతూ రాజీవ్ గాంధీ దేశానికి చేసిన సేవలను స్మరించుకుంటూ, యువతకు ఆయన ఒక ఆదర్శమూర్తి అని పేర్కొన్నారు. రాజీవ్ గాంధీ అతి చిన్న వయసులోనే ప్రధాన మంత్రి పీఠం అధిరోహించారని, యువత రాజకీయాలలో, ఇతర రంగాల్లో ముందుండాలని కోరుకునే వారని, దానికి అనుగుణంగానే ఓటు హక్కు వయసును 21 నుండి 18 సంవత్సరాలకు తగ్గించి యువతకు అవకాశలు కల్పించారని,అలాగే ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ రంగంలో కొత్త ఒరవడులు సృష్టించి యువతకు ఉద్యోగ అవకాశలను కల్పించడంలో ముందున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు అలే మల్లికార్జున్,గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు సందీప్,మాజీ డిసిసి అధ్యక్షులు కైలాస్ శ్రీనివాస్ రావ్,కౌన్సిలర్లు అన్వర్, షేరు, రామ్మోహన్, గణేష్, సత్యం, సిద్దిక్, వాజిద్, అంజాద్, లడ్డు, సాయిలు, జావీద్, బబ్లు,మోతిలాల్, కో-ఆప్షన్ సభ్యులు గొనె సునీత శ్రీనివాస్,మాజీ పట్టణ అధ్యక్షులు పండ్ల రాజు,చాట్ల రాజేశ్వర్ మరియు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జూనియర్ కళాశాలలో అడ్మిషన్లు ప్రారంభం



**రామారెడ్డి మే 21(ప్రజా జ్యోతి** పారంభమైనాయి. కళాశాలలో ఎంపీసీ, బైపిసి, సిఇసి,ఈ గ్రూపులో తెలుగు మీడియంలోనూ,ఇంగ్లీష్ మీడియం లోనూ బోధించడం జరుగుతుంది. కావున మండలంలోని విద్యార్థిని విద్యార్థులు అందరూ కళాశాలలో అడ్మిషన్ తీసుకోగలరని కళాశాల సిబ్బంది తెలపడం జరిగింది. కళాశాలలోని విద్యార్థులకు ప్రభుత్వం తరఫున ఎస్సీ, ఎస్టీ 5000/- ,బీసీ 3500-4000/- వరకు విద్యార్థులకు స్కాలర్షిప్స్ సౌకర్యము కలదు, ఉచితమైనటువంటి పూర్తి ఉచిత విద్య అకాడమీ పుస్తకాలు నోటు బుక్కులు మరియు డ్రెస్సులు (2)అకాడమీ పుస్తకాలు ఇవ్వడం జరుగుతుంది. మండలంలోని విద్యార్థిని విద్యార్థులు ప్రథమ సంవత్సరంలో ఆసక్తి కలిగినటు వంటి గ్రూపులలో అడ్మిషన్ తీసుకోగలరని తెలియజేశారు. ఈ సంవత్సరం నూతనంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉదయం అల్పాహారము మరియు మధ్యాహ్న భోజన పథకం కూడా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జూన్ 2 నుండి ప్రారంభించబోతున్నది. ఈ అవకాశాన్ని ప్రథమ సంవత్సరం విద్యార్థులు సద్వినియోగం చేసుకోగలరని కోరనైనది.

# రాజంపేట పీహెచ్‌సీలో "అమ్మ ఒడి" కార్యక్రమం

**గర్భిణీలకు సమగ్ర వైద్య పరీక్షలు -- పౌష్టికాహారంపై వైద్యుల అవగాహన**

**తల్లి -- బిడ్డ ఆరోగ్య రక్షణకు హెచ్‌పీఎల్‌సీ పరీక్షలు**

**తప్పనిసరి : డాక్టర్ విజయ మహాలక్ష్మి**



**కామారెడ్డి రూరల్ మే 21 (ప్రజాజ్యోతి):** మాతా శిశు ఆరోగ్య పరిరక్షణకు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, గర్భిణీలు క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవడం ద్వారా ఆరోగ్యవంతమైన ప్రసవం సాధ్యమవుతుందని రాజంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు డాక్టర్ విజయ మహాలక్ష్మి తెలిపారు. గురువారం రాజంపేట మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహించిన "అమ్మ ఒడి" కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని గర్భిణీలకు పలు సూచనలు చేశారు. మండలంలోని వివిధ గ్రామాల నుంచి ఆశా కార్యకర్తలు గర్భిణీ స్త్రీలను ఆరోగ్య కేంద్రానికి తీసుకువచ్చి కార్యక్రమంలో పాల్గొనేలా చేశారు. కార్యక్రమానికి వచ్చిన ప్రతి గర్భిణీకి వైద్య సిబ్బంది ప్రత్యేకంగా రక్త పరీక్షలు, ఎత్తు, బరువు, రక్తపోటు, హిమోగ్లోబిన్ స్థాయిలు తదితర పరీక్షలు నిర్వహించి వారి ఆరోగ్య పరిస్థితులను సమగ్రంగా పరిశీలించారు. ఈ సందర్భంగా డాక్టర్ విజయ మహాలక్ష్మి మాట్లాడుతూ గర్భధారణ సమయంలో మహిళలు పోషకాహారం తీసుకోవడం ఎంతో ముఖ్యమని తెలిపారు. ఐరన్, కాల్షియం, ప్రోటీన్లు అధికంగా ఉన్న ఆహార పదార్థాలను తీసుకోవాలని సూచించారు. అలాగే గర్భిణీలు సమయానికి వైద్య పరీక్షలు చేయించుకోవడం ద్వారా అనేక ఆరోగ్య సమస్యలను ముందుగానే గుర్తించి తల్లి, శిశువు ప్రాణాలను రక్షించవచ్చని పేర్కొన్నారు. ప్రతి గర్భిణీ తప్పనిసరిగా హెచ్‌పీఎల్‌సీ (ఎచ్ పి సి ఎల్) రక్త పరీక్ష చేయించుకోవాలని, ఈ పరీక్ష ద్వారా రక్త సంబంధిత వ్యాధులను ముందుగానే గుర్తించే అవకాశం ఉంటుందని తెలిపారు. గర్భిణీలు ప్రభుత్వ ఆసుపత్రుల్లో అందిస్తున్న ఉచిత వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అమ్మ ఒడి కార్యక్రమం ద్వారా గ్రామీణ ప్రాంత గర్భిణీలకు మెరుగైన వైద్య సేవలు అందుతున్నాయని, తల్లి -- బిడ్డల ఆరోగ్య పరిరక్షణలో ఈ కార్యక్రమం కీలక పాత్ర పోషిస్తోందని వైద్య సిబ్బంది పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో డాక్టర్ సంగీత, ఆరోగ్య విస్తరణ అధికారి ఎండి మంజూర్, సూపర్వైజర్లు గంగామణి, సంతోష్, ల్యాబ్ టెక్నీషియన్‌లు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, గర్భిణీలు తదితరులు పాల్గొన్నారు.

# కరెంట్ షాక్ కు గురై తడి హిప్పర్గాలో వ్యక్తి మృతి



**బిచ్కుంద (ప్రజాజ్యోతి )21** మే మద్నూర్ మండలంలోని తడి హిప్పర్గా లో కరెంట్ షాక్ గురై వ్యక్తి మృతి చెందాడు. ఎస్సై మోహన్ రెడ్డి తెలిపిన సమాచారం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. తడిహీపర్గా గ్రామంలోని నాగురావ్ తండ్రి లక్ష్మణ్ వయస్సు 50 సంవత్సరాలు కులం కురుమ గల మృతుడికి కరెంటు పని రావడం వలన గ్రామంలో ఉన్న లైన్మెన్ మహేష్ కి సహాయంగా ఉంటూ గ్రామంలోని కరెంటు స్తంభాలు ఎక్కడం దిగడం చిన్న చిన్న కరెంటు సమస్యలు ఉంటే వెళ్లి చూస్తూ బాగు చేయడం లాంటివి చేస్తూ ఉండేవాడు. గురువారం ఉదయం 8: 30 గంటలకు ఆ గ్రామంలోని గ్రామపంచాయతీ దగ్గర ఉన్న ట్రాన్స్ఫార్మర్ దగ్గర ఉదయం నుండి కరెంట్ లేకపోవడం వల్ల ట్రాన్స్ఫార్మర్ దగ్గర ఉన్న కరెంటు స్తంభం పైకి ఎక్కి పనిచేస్తుండగా దాని పైననే ఉన్న 11 కెవి కరెంట్ లైన్కి తన కుడి చేతి తాకడం వల్ల కరెంట్ షాక్ తగిలి అక్కడికక్కడే మరణించినట్లు మృతుని కొడుకు బూరె దత్తు తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై మోహన్ రెడ్డి విలేకరులకు వివరించారు.

# రాజంపేట మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మాజీ ప్రధాని రాజీవ్ గాంధీకి నివాళి

**దేశాన్ని ఆధునిక భారతంగా తీర్చిదిద్దిన దూరదృష్టి గల నాయకుడు రాజీవ్ గాంధీ :**

**మండల అధ్యక్షుడు అంకం కృష్ణారావు**

**రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన కాంగ్రెస్ నాయకులు**

**యువత, గ్రామీణాభివృద్ధి, సాంకేతిక రంగాలకు రాజీవ్ గాంధీ సేవలు చిరస్మరణీయం**



**కామారెడ్డి రూరల్ మే 21 (ప్రజాజ్యోతి):** భారత రత్న, మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా రాజంపేట మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నివాళి కార్యక్రమాన్ని నిర్వహించారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అంకం కృష్ణారావు నాయకత్వంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, సర్పంచులు, వార్డు సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు అంకం కృష్ణారావు మాట్లాడుతూ దేశాన్ని ఆధునిక భారత దిశగా నడిపించిన మహానేత రాజీవ్ గాంధీ అని కొనియాడారు. దేశ అభివృద్ధికి సాంకేతికతను అనుసంధానం చేస్తూ యువతకు కొత్త అవకాశాలు కల్పించిన దూరదృష్టి గల నాయకుడు రాజీవ్ గాంధీ అని పేర్కొన్నారు. కంప్యూటర్ విప్లవం, టెలికమ్యూనికేషన్ రంగ అభివృద్ధి, గ్రామీణాభివృద్ధి, పంచాయతీరాజ్ వ్యవస్థ బలోపేతం వంటి అనేక రంగాల్లో ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమన్నారు.

గ్రామీణ ప్రజల అభ్యున్నతే దేశాభివృద్ధికి పునాది అన్న ఆలోచనతో రాజీవ్ గాంధీ పాలన సాగించారని తెలిపారు. అనగారిన వర్గాల అభివృద్ధి, యువత సాధికారత, మహిళా సంక్షేమం కోసం ఎన్నో సంక్షేమ కార్యక్రమాలను అమలు చేశారని గుర్తుచేశారు. ప్రజల సంక్షేమం కోసం చివరి క్షణం వరకు దేశసేవలో నిమగ్నమైన మహానేతగా ఆయన చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయారని పేర్కొన్నారు. దేశ రాజకీయాల్లో యువతకు ప్రాధాన్యత కల్పించిన నాయకుడు రాజీవ్ గాంధీ అని కాంగ్రెస్ నాయకులు అన్నారు. గ్రామస్థాయిలో ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేసేందుకు పంచాయతీరాజ్ వ్యవస్థకు ప్రత్యేక ప్రాధాన్యత ఇచ్చారని తెలిపారు. సమాచార సాంకేతిక రంగంలో తీసుకున్న సంస్కరణల ఫలితంగానే నేటి భారత్ ప్రపంచ స్థాయిలో గుర్తింపు పొందుతోందన్నారు.

ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు రాజీవ్ గాంధీ సేవలను స్మరించుకుంటూ ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలని ప్రతిజ్ఞ చేశారు. యువత రాజీవ్ గాంధీ ఆశయాలను ఆదర్శంగా తీసుకుని దేశ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యాదవ్ రెడ్డి, వీరన్న, పటేల్ జుకంటి సుధాకర్ రెడ్డి, గర్గుల బాబు, ఫైజల్, సర్పంచులు, వార్డు సభ్యులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# భారత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీకి కమ్మర్ పల్లి మండల కాంగ్రెస్ ఘన నివాళి



**?కమ్మర్ పల్లి ( ప్రజాజ్యోతి ) మే - 21** భారతరత్న, దేశ మాజీ ప్రధానమంత్రి స్వర్గీయ రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా కమ్మర్ పల్లి మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం మండల కేంద్రంలో ఆయనకు ఘన నివాళులు అర్పించారు. మండల కేంద్రంలోని రాజీవ్ గాంధీ విగ్రహానికి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పూలమాలలు వేసి అంజలి ఘటించారు.?ఈ సందర్భంగా పార్టీ నాయకులు మాట్లాడుతూ.. రాజీవ్ గాంధీ ఆధునిక భారత స్వాప్నికుడని, దేశంలో సంస్కరణల సృష్టికర్త అని కొనియాడారు. నేడు ప్రపంచంలో భారతదేశం సాంకేతికంగా అగ్రగామిగా నిలిచిందంటే నాడు రాజీవ్ గాంధీ గారు తీసుకువచ్చిన ఐటీ, టెలికమ్యూనికేషన్ విప్లవమే కారణమన్నారు. దేశాన్ని 21వ శతాబ్దంలోకి నడిపించిన దార్శనికుడు ఆయనేనని గుర్తుచేశారు. ?గ్రామ స్వరాజ్య సాధన కోసం స్థానిక సంస్థల్లో మహిళలకు 33% రిజర్వేషన్లు కల్పించడమే కాకుండా, యువతకు 18 ఏళ్లకే ఓటు హక్కు కల్పించిన ఘనత రాజీవ్ గాంధీదేనని పేర్కొన్నారు. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన సేవలు ఎన్నటికీ చెరగని ముద్ర వేసుకున్నాయని, ఆధునిక భారత నిర్మాణంలో ఆయన చూపిన బాట నేటి తరానికి స్ఫూర్తిదాయకమని నాయకులు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బోనగిరి భాస్కర్, మార్కెట్ కమిటీ చైర్మన్ పాలేపు నర్సయ్య, వైస్ చైర్మన్ సుంకేట బుచ్చెన్న, మాజీ మండల అధ్యక్షుడు సుంకేట రవి, డీసీసీ నాయకులు మురళి, తక్కురి దేవేందర్, తిప్పిరెడ్డి శ్రీనివాస్, బోనగిరి లక్ష్మణ్, కమ్మర్ పల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు సల్లూరి గణేష్ గౌడ్, పార్టీ నాయకులు బుచ్చి మల్లయ్య, అలకుంటా రాజేష్, వన్నెలా రాజేశ్వర్, నిమ్మ రాజేంద్రప్రసాద్, శివసరం గణేష్, సుమన్, మారుపక నరేష్, సుంకరి విజయ్, కౌడా శైలేందర్, అజర్, పాషా తదితరులు పాల్గొన్నారు.

# ఎల్లారెడ్డిపల్లి గ్రామంలో మహిళా సంఘం భవనానికి ముగ్గు కార్యక్రమం

**మహిళా సాధికారతకు మరో ముందడుగు**

**సీఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే మదన్‌మోహన్‌కు మహిళా సంఘ సభ్యుల ప్రత్యేక కృతజ్ఞతలు**

**గ్రామ నడిబొడ్డున స్థలం కేటాయించిన సర్పంచ్ గోదావరి నరేందర్ గౌడ్‌కు గ్రామ ప్రజల అభినందనలు**

**మహిళల అభివృద్ధే గ్రామాభివృద్ధికి పునాది అని వ్యాఖ్యలు**



**కామారెడ్డి రూరల్, మే 21 (ప్రజాజ్యోతి):** ఎల్లారెడ్డి నియోజకవర్గంలోని రాజంపేట మండలం ఎల్లారెడ్డిపల్లి గ్రామంలో మహిళా సంఘం భవన నిర్మాణానికి సంబంధించిన ముగ్గు కార్యక్రమాన్ని గురువారం అత్యంత ఘనంగా నిర్వహించారు. గ్రామ మహిళలు, మహిళా సంఘ సభ్యులు, గ్రామ పెద్దలు, స్థానిక నాయకులు, గ్రామ ప్రజల సమక్షంలో సంప్రదాయబద్ధంగా ముగ్గులు వేసి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమం సందర్భంగా గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది.

మహిళా సంఘ భవనం నిర్మాణం గ్రామ మహిళలకు ఎంతో ఉపయోగకరంగా మారనుందని మహిళా సంఘ సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు. మహిళల ఆర్థిక, సామాజిక అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు. మహిళా సంఘాల బలోపేతానికి కృషి చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు లకు మహిళా సంఘ సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అలాగే మహిళా సంఘ భవన నిర్మాణం కోసం గ్రామ నడిబొడ్డున స్థలం కేటాయించి సహకరించిన గ్రామ సర్పంచ్ గోదావరి నరేందర్ గౌడ్‌కు గ్రామ ప్రజలు, మహిళలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ పాలకవర్గం మహిళా సంఘాల అభివృద్ధికి ఎల్లప్పుడూ అండగా నిలుస్తోందని కొనియాడారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ గోదావరి నరేందర్ గౌడ్ మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో ముందుకు రావాలని, మహిళా సంఘాలు గ్రామాభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నాయని తెలిపారు. మహిళలకు శాశ్వతంగా ఉపయోగపడే విధంగా భవనం నిర్మాణానికి సహకరించడం ఆనందంగా ఉందన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి మహిళ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మహిళా సంఘ భవనం ఏర్పాటుతో గ్రామ మహిళలు సమావేశాలు, పొదుపు సంఘాల కార్యకలాపాలు, శిక్షణ కార్యక్రమాలు, స్వయం ఉపాధి కార్యక్రమాలను మరింత సమర్థవంతంగా నిర్వహించుకునే అవకాశం కలుగుతుందని మహిళా నాయకులు పేర్కొన్నారు. గ్రామ మహిళలు హారతులు పట్టి, ముగ్గులు వేసి కార్యక్రమాన్ని ఉత్సాహంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గోదావరి నరేందర్ గౌడ్, ఉపసర్పంచ్ ధరణి చిన్న నరసయ్య, సీసీ సాయిలు సార్, మహిళా అధ్యక్షురాలు మంజుల, స్వరూప, మహిళా సంఘాల సభ్యులు, గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు, స్థానిక నాయకులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మండుతున్న ఎండలు

**భానుడి ప్రతాపంతో పెరుగుతున్న ఉష్ణోగ్రతలు**

**నిప్పుల కొలిమిలా పగటి పూట వాతావరణం**

**ఇండ్ల నుండి బయటికి రావడానికి జంకుతున్న జనం**

**ధగ ధగతో నిర్మానుష్యంగా మారుతున్న వీధులు**

**వేసవి తాపంతో అల్లాడుతున్న ప్రజలు**



**ప్రజాజ్యోతి, ఏర్గట్ల:** రోజురోజుకు పెరుగుతున్న ఉష్ణోగ్రతలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఉదయం నుంచే మండుతున్న ఎండలు ప్రభావం చూపుతుండగా, మధ్యాహ్న సమయానికి రహదారులు నిర్మానుష్యంగా మారుతున్నాయి. తీవ్ర ఉక్కపోతతో చిన్నారులు, వృద్ధులు, కూలీలు ఎక్కువగా ఇబ్బందులు దుర్కొంటున్నారు. మండలంలోని గ్రామాల్లో తాగునీటి సమస్య కూడా ప్రజలను వేధిస్తోంది. ఎండ తీవ్రత కారణంగా బోర్లు, చెరువులు ఎండిపోతుండటంతో గ్రామాలలో కొన్ని ప్రాంతాల్లో నీటి కోసం అవస్థలు పడుతున్నారు. వ్యవసాయ పనులకు వెళ్లే రైతులు, కూలీలు మధ్యాహ్న సమయంలో పనులు నిలిపివేస్తున్నారు.అత్యవసర పనులు ఉంటే తప్ప ప్రజలు బయటకు రావద్దని వైద్యులు సూచిస్తున్నారు. వేసవి దెబ్బ తగలకుండా తగినంత నీరు తాగడం, చల్లని పానీయాలు తీసుకోవడం, తలకు గుడ్డ కట్టుకోవడం వంటి జాగ్రత్తలు పాటించాలని సూచిస్తున్నారు.ఇక పలు ప్రాంతాల్లో విద్యుత్ అంతరాయాలు కూడా ప్రజలను మరింత ఇబ్బందులకు గురి చేస్తున్నాయి. సాయంత్రం వరకు వేడి గాలులు వీయడంతో ప్రజలు ఉపశమనం కోసం ఎదురు చూస్తున్నారు. భానుడి ప్రతాపంతో ఉష్ణోగ్రతలు పెరిగి కార్మికులు, రైతులు, కూలీలు,హామాలీలు, వాహనాలపై గ్రామాలు తిరిగి వ్యాపారాలు చేసుకునే చిన్నా చితకా వ్యాపారస్తులు నీరసానికి గురై ఆస్పత్రుల పాలవుతున్నారు. వడ గాలి, ఎండ తీవ్రత వల్ల వడదెబ్బకి గురై అనారోగ్యానికి గురవు తున్నారు. వేసవికాలం ఎండల రీత్యా కూలీలు, రైతులు, వ్యాపారస్తులు తదితర ప్రజలు ఉదయం 10 గంటల లోపు పనులు ముగించుకుని తిరిగి సాయంత్రం నాలుగు గంటల తర్వాత పనులు కొనసాగించాలని తద్వారా ఎండ నుండి రక్షణ పొందాలని వైద్యనిపుణులు సూచిస్తున్నారు. వేడిమి వల్ల డి హైడ్రేషన్ కు గురికాకుండా మజ్జిగ ,మంచినీరు, ఓఆర్ ఎస్ ద్రావణాలు తీసుకోవడం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని ,నీడ చెంతన సేద తీరాలని సూచిస్తున్నారు. గరిష్ట ఉష్ణోగ్రతలు సుమారుగా 45-46 సెంటిగ్రేడ్ డిగ్రీల వరకు నమోదు అవుతుండడంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు.

# గిరిజన విద్యార్థికి యూకేలో ఎమ్మెస్ పట్టా

డిచ్ పల్లి ప్రజాజ్యోతి మే 21 నిజాంబాద్ జిల్లాలోని ఓ చిన్న నడిపల్లి తండా గిరిజన తండా నుంచి యూకే వరకు ప్రయాణించి ఎమ్మెస్ పట్టా సాధించిన గిరిజన యువకుడు ఇప్పుడు అందరికీ ఆదర్శంగా నిలిచాడు.

పేద కుటుంబంలో జన్మించి... కష్టాలను అధిగమిస్తూ ఉన్నత విద్య లక్ష్యంగా ముందుకు సాగిన చిన్ని కృష్ణ రాథోడ్ విజయంతో గ్రామంలో ఆనంద వాతావరణం నెలకొంది.

నిజాంబాద్ జిల్లా నడిపెల్లి గిరిజన తండాకు చెందిన చిన్ని కృష్ణ రాథోడ్ యూకేలో ఎమ్మెస్ పట్టా సాధించి తన కుటుంబానికే కాదు... మొత్తం తండాకు గర్వకారణంగా నిలిచాడు.

పేద కుటుంబంలో జన్మించిన కృష్ణ...పదవ తరగతి వరకు విక్టరీ స్కూల్ డిచ్పల్లిలో విద్యను అభ్యసించాడు. నిజాంబాద్ లోని ఎన్నార్ై జూనియర్ కాలేజీలో ఇంటర్ మీడియట్ బైపిసి పూర్తి చేశారు. అనంతరం మరో యూనివర్సిటీ అగ్రికల్చర్ కోర్స్ పూర్తి చేశారు. తల్లిదండ్రుల సహకారంతో టి సైడ్ యూనివర్సిటీ విశ్వవిద్యాలయం యునైటెడ్ కింగ్డామ్ యూనివర్సిటీలో ఎంఎస్సీలో ఫుడ్ సైన్స్, అండ్ బయోటెక్నాలజీలో అడ్వాన్స్ ప్రాక్టీస్ లో నిన్న జరిగిన యూనివర్సిటీ స్నాతకోత్సవంలండన్ లో పట్టా పొందారు ..




విద్యార్థి దశ నుంచే ఉన్నత లక్ష్యంతో క్రమశిక్షణగా చదువుకుంటూ ముందుకు సాగాడు. ఎన్నో ఆర్థిక ఇబ్బందులు ఎదురైనా... చదువుపై నమ్మకం కోల్పోకుండా విదేశాల్లో ఉన్నత విద్య పూర్తి చేసి ఎమ్మెస్ పట్టా అందుకున్నాడు.

తన కుమారుడు విదేశాల్లో పట్టా పొందడం ఎంతో ఆనందంగా ఉందని తల్లిదండ్రులు సునీత, వసంతరావు రాథోడ్ భావోద్వేగానికి గురయ్యారు. కష్టపడి చదివి ఈ స్థాయికి చేరుకోవడం తమ కుటుంబానికి గర్వకారణమని తెలిపారు.

ఈ సందర్భంగా గిరిజన తండా ప్రజలు చిన్ని కృష్ణ రాథోడ్‌తో పాటు కుటుంబ సభ్యులను ఘనంగా అభినందించారు. తండాకు చెందిన యువకుడు యూకేలో ఎమ్మెస్ పూర్తి చేయడం ఎంతో సంతోషకరమని సర్పంచ్ శాంతిలాల్ నాయక్ పేర్కొన్నారు. తండాలో పెరిగిన యువతీ యువకులు కూడా విద్యపై దృష్టి పెట్టి భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి చేరాలని ఆకాంక్షించారు. చిన్ని కృష్ణ రాథోడ్ విజయం గిరిజన యువతకు స్ఫూర్తిదాయకమని గ్రామ పెద్దలు అభిప్రాయపడ్డారు.

"చిన్న తండా నుంచి పెద్ద కలలు...
పేద కుటుంబం నుంచి విదేశీ విద్య వరకు...
కష్టాన్ని నమ్ముకుని ముందుకు సాగిన గిరిజన యువకుడు...
యూకేలో ఎమ్మెస్ పట్టా సాధించి తండాకు గర్వకారణంగా నిలిచాడు...
చిన్ని కృష్ణ రాథోడ్ విజయంతో నడిపెల్లి గిరిజన తండాలో ఆనందోత్సాహాలు వెల్లివిరిశాయి..."

# హిందూ సమ్మేళనం పాండు పురం బస్తీ ఆచన్ పల్లి. లో హిందూ సమ్మేళనం కార్యక్రమం నిర్వహించారు..







**ప్రజా జ్యోతి బోధన్. మే. 21..** నిజామాబాద్ జిల్లా బోధన్ పట్టణంలోని పాండు పురం బస్తి ఆచన్ పల్లి లో హిందూ సమ్మేళనం కార్యక్రమని కి ముఖ్యఅతిథిగా శ్రీశ్రీశ్రీ బాలయోగి కృష్ణ మహారాజ్ ఈ హిందూ సమ్మేళన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా వచ్చారు. స్థలం ఇందూర్ బి.ఎడ్ కాలేజ్ పగడపల్లి రోడ్డు ఆచన్పల్లి బోధన్ లొ నిర్వహించారు. హిందూ సమ్మేళనం హిందూ ధర్మం మన భారతదేశానికి ఆత్మ ప్రాణం హిందూ ధర్మం సంస్కృతి సమాజం అలాంటి హిందూ సమాజాన్ని చైతన్యవంతం చేసి సమైక్య పరచి మన హిందూ ధర్మాన్ని కాపాడుకుందాం స్వచ్ఛమైన తెలుగు భాషను మాట్లాడదాం అమ్మ నాన్న అనే పదాలు ఇంత చక్కగా ఉంటాయి మమ్మీ డాడీ లు అని పదాలు వాడకూడదు అమ్మ అనే పదంలో అమృతం ఉంటుంది. హిందూ ధర్మాన్ని పాటించడం మన యొక్క ధర్మం హిందువులు పెళ్లి చేసుకుంటే పందిట్లో బియ్యం జొన్నలు కలిపి పెళ్లికూతురు పెళ్లి కొడుకును అక్షింతలతో ఆశీర్వదించడం మన సాంప్రదాయం. మరో జన్మలో వారికి మంచి జరుగుతుంది మంచి సంతానం కలుగుతుంది, శ్రీరామ నామం ఆంజనేయ స్వామి చాలీసా చదవడం హనుమాన్ చాలీసా చదివితే జ్ఞానం వస్తుంది భగవద్గీత జ్ఞానం. ఏన్ని కోట్ల ఆస్తులున్న.అంతస్తులున్న మన దగ్గర ఉన్న అన్ని వస్తువులను కొనవచ్చు కానీ జ్ఞానం కొనేది కాదు చదువుకుంటే వస్తుంది. మనం మా పిల్లలకి పేర్లు పెట్టడం. ఇలా ఉంటాయి బంటు చింటూ. ఈ పేర్లు పెట్టడం కాదు రామ లక్ష్మణ అనే పేర్లు పెట్టండి. లవ్ జిహాద్ అనే పదం వింటే ఇంత బాధ కలుగుతుందో ఒక్కసారి అర్థం చేసుకోండి మన పిల్లలు చెడిపోతున్నారు శివాజీ మహారాజ్ తల్లి జిజాబాయి శివాజీ అనే పేరు పెట్టడం జరిగింది. స్త్రీలు భారతదేశంలో భరతమాత భారతదేశం గొప్పది నారి శక్తి శివాజీకి తల్లి జీజబ్బాయి మంచి బుద్ధులు శివ భక్తి మనల్ని కన్నా తల్లిదండ్రులకు వందనం పలికాదేవి ఆడది తల్లి తండ్రిని గౌరవించని కొడుకు ఉన్న ఒకటే లేకున్నా ఒకటే వందే జగద్గురు మనిషి కాళీ బూడిదైనా తరువాత శివుడు అక్కడ ఉంటాడు. సనాతన ధర్మం అంతం లేదు హిందూ ధర్మం హిందువులందరూ ఐక్యత కావాలి. మనం మన పొలంలో నాటు వేసేటప్పుడు భూమాతకు పూజ చేసి కొబ్బరికాయ కొట్టి నాటు మొదలు పెడతాం మనం హిందూ ధర్మాన్ని పాటిస్తున్నాం అక్కడ మనకు గుప్పెడు అన్నం పెట్టే రైతే మన కిసాన్ రైతు లేకపోతే పంట పండించే వారు లేరు భారత సరిహద్దులు జవాన్లు లేకపోతే మామ్ భారతీయులం ఇంత సుఖ సంతోషంగా ఉండలేం. రైతు రాజ్యం. శివుడు అనగా అమరనాథుడు సోమారో మార్నింగ్ శివున్ని దర్శించుకుంటారు శివుని పూజిస్తారు భరతుడు భారతదేశంలో పుట్టడం జరిగింది. భారత రామ రాజ్యం రామాయణం రాసింది వాల్మీకి ఆయన బోయవాడు జై జవాన్ జై కిసాన్ జై రైతు. రాముడు రామభక్తులు. రాముడు గొప్పవాడు శ్రీరాముని యొక్క రామునికి కార్యకర్తలు శ్రీ రాముడు. రామరాజ్యాన్ని స్థాపించారు తండ్రి మాటకు విలువ ఇచ్చాడు. ఆర్ఎస్ఎస్. అంటే రాష్ట్రీయ సేవ సమస్త సంఘ. హిందువులం కలిసి ఉండడం. కందకుర్తిలో త్రివేణ సంగమం ఉంది బౌధాన్యపురం వారు అక్కడికి వెళ్లి స్నానం చేసి రావటం ఎంతో పుణ్యం చేసుకోవడం బాలయోగి. కృష్ణ మహారాజ్ చివరగా కృష్ణ మహారాజు మాట్లాడుతూ హిందువులందరూ కలిసిమెలిసి ఉండండి నాగరికతను మరిచిపోకండి హిందువులలో ఐక్యత లేదని ఎంతోమంది అంటున్నారు ఆడవారు కట్టుబొట్టు సాంప్రదాయాన్ని మర్చిపోకండి ఇంట్లో పిల్లలకు పెద్దవారు మంచి మాటలు చెప్పండి ప్రతి సోమవారం గుడికి పంపండి సినిమా హనుమాన్ మందిర్ పంపండి సారీస్ చదవమనండి మన సంస్కృతిని మరిచిపోవడం మన సాంప్రదాయం కాదు. ఓం నమశ్శివాయ అంటూ ఈరోజు హిందూ సమ్మేళనం నిర్వహించినటువంటి. పండు ఫారం. బస్తీ ముఖ్య అతిథులు. శ్రీ వర గంటి శ్రీనివాస్. సమితి అధ్యక్షులు శ్రీ వజ్రాల రామకృష్ణారెడ్డి శ్రీ రవి విజయ్ శ్రీ మన్నవ చిన్న విజయ్. శ్రీకాంత్ రెడ్డి శ్రీనివాస్ గౌడ్. తాళ్ల ఇంద్రకరణ్. సాంబిరెడ్డి. ఒకటో వార్డు కౌన్సిలర్ లక్ష్మీ రామ్మూర్తి పరుచూరి శరత్ బర్దిపూర్ శ్రీనివాస్ రెడ్డి ప్రకాష్ పటేల్ వెంకటేశ్వరరావు. వీరందరూ కలిసి హిందూ సమ్మేళనం అనే కార్యక్రమం వచ్చిన భక్తులందరూ అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది అన్న ప్రసాదం స్వీకరించి వెళ్ళవలసిందిగా మనవి. హిందువులు బంధువులుగా ఉండండి. ఓం నమశ్శివాయ.

# విజయవాడ కనక దుర్గమ్మ సన్నిధిలో నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డా.ఆర్. భూపతి రెడ్డి

**అమ్మవారి ఆశీస్సులు తెలంగాణ రాష్ట్ర ప్రజల పై ఉండాలని ఆకాంక్ష**

**రాష్ట్ర ప్రభుత్వ ఎన్నారై అడ్వైజరీ కమిటీ సభ్యులతో అమ్మవారి దర్శనం**

**ఎమ్మెల్యేను,కమిటీ సభ్యులను సాదరంగా ఆహ్వానించిన ఆలయ కమిటీ**



**నిజామాబాద్ రూరల్( ప్రజా జ్యోతి )** మే 21 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఎన్నారై కమిటీ ఆంధ్రప్రదేశ్ పర్యటనలో భాగంగా గురువారం విజయవాడ కనక దుర్గమ్మ ఆలయాన్ని నిజామాబాద్ రూరల్ నియోజకవర్గ ఎమ్మెల్యే డా.ఆర్.భూపతి రెడ్డి కమిటీ చైర్మన్ డా.బిఎం వినోద్ కుమార్,వైస్ చైర్మన్ మంద భీమ్ రెడ్డి తదితరులతో కలిసి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో అమ్మవారిని దర్శించుకొని పూజలు చేశారు. ఆలయ అర్చకులు ఎమ్మెల్యే తో పాటు కమిటీ వారికి ఆశీర్వచనాలు అందించారు. అమ్మవారి చూపు తెలంగాణ రాష్ట్రం పై ఉండాలని ఆకాంక్షించారు. ఆ తల్లి ఆశీస్సులతో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వాన ప్రజలకు సుభిక్ష పాలన అందించడానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రభుత్వ ఎన్నారై కమిటీ వైస్ ఛైర్మన్ మంద భీంరెడ్డి, మెంబర్లు సింగిరెడ్డి నరేష్ రెడ్డి, నంగి దేవేందర్ రెడ్డి, చెన్నమనేని శ్రీనివాస రావు లతో పాటు మాజీ ఐడీసీఎంఎస్ చైర్మన్ సాయిరెడ్డి, రాష్ట్ర గీత కార్మిక సహకారం కార్పొరేషన్ చైర్మన్ చంద్ర శేఖర్ గౌడ్, ప్రొఫెసర్లు జునుగురు శ్రీనివాస్, విజయ్ కొర్రా, ప్రవాసీ ప్రజావాణి కోఆర్డినేటర్ బొజ్జ అమరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విద్యాలయం వారు రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమాన్ని నిర్వహించారు



**ఇందల్వాయి ( ప్రజా జ్యోతి న్యూస్ ) మే.** 21 ఇందల్వాయి మండల కేంద్రంలోని లోలం గ్రామంలో 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం వారు రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమాన్ని 30 ఏప్రిల్ 2026 నుండి 23 మే 2026 వరకు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా నిజామాబాద్ జిల్లాలోని ఇందల్వాయి గ్రామం లో చెరుకు వరి పరిశోధనా స్థానం రుద్రూరు శాస్త్రవేత్తలు, వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు వివిధ అంశాలపై అవగాహన కల్పించారు. వ్యవసాయంలో లాభదాయకత పెంచేందుకు రైతులు పద్ధతులను అనుసరించడం అవసరం. యూరియా వినియోగాన్ని తగ్గించడం ద్వారా ఖర్చులను నియంత్రించవచ్చు. ముఖ్యంగా యూరియా వినియోగాన్ని అవసరానికి మించి వేయకుండా పరిమితం చేయాలి . అధికంగా యూరియా వాడడం వల్ల నేలలోని సహజ పోషకాలు దెబ్బతిని పంటల దిగుబడి పై ప్రతికూల ప్రభావం పడుతుంది అని తెలిపారు. కాబట్టి సమతుల్య ఎరువుల వినియోగం ద్వారా ఖర్చులను తగ్గించడంతోపాటు నేల ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు. రాబోయే వానాకాలం సీజన్లో ముఖ్యంగా రైతులు ప్రభుత్వం సూచించిన 8 సన్న రకాల వరి వంగడాలు అయిన బిపిటి -5204, ఆర్ ఎన్ ఆర్ -15048, కే ఎన్ ఎం -1638, జైశ్రీరామ్ హెచ్ఎంటి డబ్ల్యూ జి ఎల్ 962, డబ్ల్యూ జి ఎల్ -44, జేజిఎల్ -1798, దొడ్డు రకాలు అయిన ×=-64, ఎం టి యు -1010, కే ఎన్ ఎం -118 రకాలు మాత్రమే వేయాలని మాట్లాడడం జరిగినది, ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఏవో శ్రీకాంత్ డాక్టర్ శ్వేత సైంటిస్ట్ కెవికె రుద్రూర్. కె వంశీకృష్ణ వ్యవసాయ విస్తరణ అధికారి ప్రశాంత్ వ్యవసాయ విస్తరణ అధికారి లోనూ క్లస్టర్ పాల్గొన్నారు

## ఆర్థిక సాయం అందజేసిన పదవ తరగతి మిత్రులు



**ప్రజా జ్యోతి బాల్కొండ మే 22** బాల్కొండ మండల కేంద్రానికి చెందిన భోజగోళ్ళ లింగం కొన్ని సంవత్సరాల క్రిందట అనారోగ్యం తో మరణించారు. అతనికి ఇద్దరు ఆడపిల్లలు చిన్నవయస్సు వారు కావడంతో అతని బ్యాచ్ మేట్స్ 1997-1998 సం, పదవతరగతి బ్యాచ్ మిత్రులు అందరు కలిసి తల ఒక చెయ్యి వేసి 40,000రూపాయలు జమచేసి పిల్లల పేరిట పోస్ట్ ఆఫీస్ లో ఒక్కరికి 20,000ల వంతున ఇద్దరికి 40,000ఫిక్సిడ్ డిపాజిట్ చేసారు. మానవత్వం తో తోటి స్నేహితుని కుటుంబానికి బాసటగా నిలిచిన 97-98 బ్యాచ్ మిత్రులను స్థానికులు అభినందించారు. లింగం కుటుంబసభ్యులకు ఎల్లప్పుడూ ఆర్థికంగా అండగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమం లో 97-98 బ్యాచ్ మిత్రులు అంబటి నవీన్, ఇరాయి రాజ్ కుమార్, తెడ్డు రాజేశ్వర్, పిప్పెరా భూమేష్ తదితరులు పాల్గొన్నారు.

## బాల్కొండ లో ఘనంగా రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలు



**ప్రజా జ్యోతి, బాల్కొండ మే 21** నవ భారత నిర్మాత, యువతకు స్ఫూర్తి ప్రదాత, భారతరత్న, మాజీ ప్రధాని స్వర్గీయ శ్రీ రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా ఈరోజు బాల్కొండ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయం వద్ద గ్రామ శాఖ అధ్యక్షుడు సంజీవ్ గౌడ్, స్వర్గీయ రాజీవ్ గాంధీ చిత్రపటానికి ఘణ నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన దేశం కోసం ప్రాణాలు సైతం ఇచ్చారని ఆయన చేసిన సేవలు కొనియాడారు.ఈ కార్యక్రమంలో డీసీసీ కార్యదర్శి మహమ్మద్ యూనిస్,ఉప సర్పంచి గాండ్ల రాజేందర్,మాజీ ఉపసర్పంచి షేక్ వాహబ్,వార్డు సభ్యులు పుల్లాయి నవీన్ కుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు గడ్డం రవి, సయ్యద్ రియాజ్ అలీ, నల్లూరి హరికృష్ణ,మల్లేష్ యాదవ్,షేరు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# మల్కాజ్ గిరి మునిసిపల్ సమస్యలపై సమీక్ష



**నాగోల్ :** మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ అభివృద్ధి పనులపై స్వాగత్ గ్రాండ్, నాగోల్లో జరిగిన సమీక్ష సమావేశంలో ఎంపి ఈటల రాజేందర్ పాల్గొన్నారు. ఈటల మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గతంలో ఎంపీ గా ఉన్నారు. ఈ మల్కాజగిరి నియోజకవర్గం సమస్యలమీద సంపూర్ణ అవగాహన ఉంటుంది. అదే కాక వారే ప్రస్తుతం మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ మినిస్టర్ గా కూడా ఉన్నారు. మల్కాజ్గిరి మున్సిపాలిటీ కార్పొరేషన్ కొత్తగా ఏర్పడిన కార్పొరేషన్. అంతే కాకుండా కొన్ని మున్సిపాలిటీలు, కొన్ని గ్రామాలు కూడా ఇందులో కలవడంతో అనేక రకాల సమస్యలు ఉన్నాయని ఆయనను కలిసినప్పుడు వివరించామని అన్నారు. సీపీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యేలు, ఎంపీలు, మాజీ కార్పొరేటర్లు, అన్ని పార్టీల ముఖ్య నాయకులతో సంపూర్ణ సమావేశం ఏర్పాటు చేయాలని సీఎం సూచించారు. ముఖ్యంగా జవహర్ నగర్ డంపింగ్ యార్డ్ వల్ల ఉత్పన్నమవుతున్న ప్రజల ఆరోగ్య సమస్యలు, ఇబ్బందులపై చర్చ జరిగింది. ముఖ్యమంత్రి కి ఈ సమస్యపై పూర్తి అవగాహన ఉంది, దీనికి శాశ్వత పరిష్కారం అవసరం. అన్ని పార్టీల, అన్ని ప్రాంతాల సహకారంతోనే డంపింగ్ యార్డ్ సమస్య శాశ్వతపరిష్కారం సాధ్యమవుతుందని అన్నారు. అధికారులకు అన్ని సమస్యలు పూర్తిస్థాయిలో తెలియకపో వచ్చు కాబట్టి ప్రజాప్రతినిధులుగా మేమంతా సమస్యలను పరిష్కరిస్తాము. గుర్రపుడెక్క సమస్యలు, చెరువులకు మురుగు నీళ్లు చేరడం, కెమెరాలు లేకపోవడం, దొంగతనాలు, సెంట్రల్ లైట్స్, తాగునీటి సమస్యలు, డ్రైనేజీ సమస్యలపై పూర్తి స్థాయిలో చర్చ జరిపాము. ఈ కార్పొరేషన్ అభివృద్ధికి నిధుల కొరత లేకుండా పెద్ద ఎత్తున నిధులు కేటాయించాలి. రాజకీయాలు వేరైనా డెవలప్మెంట్ అనేది అందరి బాధ్యత . రోజు చర్చించిన అన్ని సమస్యలను నిధుల కొరత లేకుండా పరిష్కరించాలని కోరుతున్నాను. జవహర్ నగర్ మాత్రమే కాకుండా మచ్చ బొల్లారం సహా అనేక చిన్న చిన్న డంపింగ్ యార్డ్ల వల్ల కూడా ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. అన్ని చిన్న డంపింగ్ యార్డ్లను స్టడీ చేసి శాశ్వత పరిష్కారం తీసుకొస్తామని హామీ ఇస్తున్నాను. అఖిలపక్ష సహకారంతో తప్పకుండా ఈ సమస్యలపై పరిష్కారం చేస్తామని అన్నారు.

# బక్రీద్ పండుగ సందర్భంగా గోవుల అక్రమ రవాణాపై ప్రత్యేక నిఘా

**చెక్పోస్టులను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ డి.జానకి,**



**మహబూబ్ నగర్ :** బక్రీద్ పండుగ సందర్భంగా జిల్లాలో గోవుల అక్రమ రవాణాను అరికట్టేందుకు ఏర్పాటు చేసిన ప్రత్యేక చెక్పోస్టులను జిల్లా ఎస్పీ డి.జానకి, గురువారం మిడ్జిల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఆకస్మికంగా తనిఖీ చేశారు. చెక్పోస్టు వద్ద విధులు నిర్వహిస్తున్న పోలీస్ సిబ్బందికి వాహనాల తనిఖీలను కట్టుదిట్టంగా నిర్వహించాలని, అనుమానాస్పద వాహనాలను పూర్తిస్థాయిలో పరిశీలించాలని సూచించారు. గోవుల అక్రమ రవాణాకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, రాత్రి వేళల్లో ప్రత్యేక అప్రమత్తతతో విధులు నిర్వహించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ గారు మాట్లాడుతూ, బక్రీద్ పండుగ నేపథ్యంలో జిల్లాలో గోవుల అక్రమ రవాణాను పూర్తిగా అరికట్టేందుకు అన్ని చెక్పోస్టుల వద్ద ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అంతర్జిల్లా మార్గాల్లో వాహనాల తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని, చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనంతరం జిల్లా ఎస్పీ మిడ్జిల్ పోలీస్ స్టేషన్ను సందర్శించి పోలీస్ స్టేషన్ పరిసరాలు, రికార్డుల నిర్వహణ, సిబ్బంది పనితీరును పరిశీలించారు. స్టేషన్లో ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేయాలని, ప్రజల ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని సిబ్బందికి సూచించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణతో పాటు నేరాల నియంత్రణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. అదేవిధంగా జిల్లా ఎస్పీ రైతులకు ప్రత్యేక విజ్ఞప్తి చేస్తూ, రహదారులపై ధాన్యాన్ని ఆరబెట్టరాదని సూచించారు. రోడ్లపై ధాన్యం ఆరబెట్టడం వలన వాహనాలు స్కిడ్ అయ్యే ప్రమాదం ఉండటంతో పాటు రోడ్డు ప్రమాదాలు సంభవించే అవకాశం ఎక్కువగా ఉంటుందని తెలిపారు. ప్రజల ప్రాణ భద్రత దృష్ట్యా రైతులు రహదారులను వినియోగించే ఇతర వాహనదారులకు ఇబ్బందులు కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, ధాన్యాన్ని రోడ్లకు దూరంగా ఉన్న సురక్షిత ప్రదేశాల్లోనే ఆరబెట్టుకోవాలని కోరారు. ఈ సందర్భనలో జడ్చర్ల రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ మహేష్, మిడ్జిల్ సబ్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ మరియు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఎక్కడ చూసినా.. ధాన్యం కుప్పలే..



**నిర్మల్ :** ధాన్యాన్ని అమ్ముకొనేందుకు అన్నదాతలు అరిగోస పడుతున్నరు. నిర్మల్ జిల్లా వ్యాప్తంగా ఎక్కడ చూసినా కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం రాశులు పేరుకుపోయాయి. రాష్ట్ర ప్రభుత్వానికి ముందస్తు ప్రణాళిక లేకపోవడంతోపాటు ఆయా శాఖల అధికారుల మధ్య సమన్వయ లోపం రైతులకు శాపంగా మారుతున్నది. 20 రోజులుగా కొనుగోలు కేంద్రాల్లో 30 శాతానికి మించి కొనుగోళ్లు జరగలేదు. కొన్ని చోట్ల పేరుకే కొనుగోలు కేంద్రాలను ప్రారంభించినా.. నేటికీ ఒక్క బస్తా కూడా కోనుగోలు చేయలేదు. దీంతో జిల్లాలో ఎక్కడ చూసినా ధాన్యం కుప్పలే కనిపిస్తున్నాయి. నిర్మల్ జిల్లా వ్యాప్తంగా ఈ యాసంగిలో 1,17,085 ఎకరాల్లో వరి సాగవగా.. 1.83 లక్షల మెట్రిక్ టన్నుల దిగుబడి వస్తుందని అధికారులు అంచనా వేశారు. అందుకు అనుగుణంగా ఇప్పటి వరకు 295 కొనుగోలు కేంద్రాలు ప్రారంభించగా.. ఇప్పటివరకు 205 కేంద్రాల్లోనే ధాన్యం కొనుగోళ్లు చేపడుతున్నారు. మిగతా సెంటర్లను ప్రారంభించినప్పటికీ హమాలీల కొరత కారణంగా కొనుగోళ్లు జరపడం లేదు. ధాన్యం సేకరణ లక్ష్యం 1.83 లక్షల మెట్రిక్ టన్నులు కాగా, ఇప్పటివరకు 47,136 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించారు. ఇంకా.. 1,35,864 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేయాలి. జిల్లా వ్యాప్తంగా కోనుగోళ్లను ప్రారంభించి దాదాపు 20 రోజులు అవుతున్నా.. ఇప్పటి వరకు కేవలం 30 శాతం ధాన్యాన్ని మాత్రమే కొనుగోలు చేశారు. కొనుగోలు చేసిన ధాన్యానికి సంబంధించి రూ.112 కోట్లను రైతులకు చెల్లించాల్సి ఉండగా.. ఇప్పటి వరకు రూ.42 కోట్లు మాత్రమే రైతుల ఖాతాల్లో జమ చేశారు. అంటే ఇంకా రూ.70 కోట్ల వరకు రైతులకు చెల్లించాలి.

**పేరుకుపోయిన వడ్ల కుప్పలు**

ధాన్యం కొనుగోళ్లలో తీవ్ర జాప్యం జరుగుతుండడంతో ఎటు చూసినా వడ్ల కుప్పలే దర్శనమిస్తున్నాయి. కొనుగోలు సెంటర్ల వద్ద రైతులు వడ్లను తీసుకొచ్చి కుప్పలుగా పోశారు. ఒకవైపు ఉరుములు మెరుపులతో వాతావరణం ఒక్కసారిగా మారిపోతుండడంతో రైతుల్లో ఆందోళన వ్యక్తమవుతున్నది. దీంతో రైతులు వడ్ల కుప్పలపై టార్పాలిన్లను కప్పి పంటను కాపాడుకునే ప్రయత్నం చేస్తున్నారు. పక్షం రోజులుగా ఇక్కడి సెంటర్కు వడ్లను తీసుకొచ్చామని, ఇప్పటి వరకు ఒక్క బస్తా కూడా కొనుగోలు చేయలేదని నిర్మల్ మండలం ముజ్గి గ్రామానికి చెందిన రైతులు వాపోతున్నారు. ఎప్పుడు కొంటారోనని ఎదురుచూస్తూ రోజుల తరబడి వడ్ల కుప్పల వద్దనే పడిగాపులు కాస్తున్నారు. అకాల వర్షాల ముప్పుతో అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు. హమాలీల కొరత కారణంగా కొనుగోళ్లు చేపట్టలేకపోతున్నామని నిర్వాహకులు పేర్కొంటున్నారు. కనీసం గన్నీ బ్యాగులైనా ఇస్తే తామే వడ్లను నింపుకుంటామని రైతులు మొర పెట్టుకున్నా.. కొన్నిచోట్ల కేంద్రాల నిర్వాహకులు బ్యాగులు ఇవ్వడం లేదు. మరోవైపు వడ్లను తరలించేందుకు లారీల కొరత ఉన్న కారణంగా కావాలనే కొనుగోళ్లలో జాప్యం చేస్తున్నట్లు తెలుస్తున్నది. ఇబ్బడి ముబ్బడిగా వస్తున్న ధాన్యాన్ని మిల్లర్లు తీసుకొనేందుకు వెనకడుగు వేస్తున్నట్లు సమాచారం. ఇలా అనేక రకాల కొర్రీలతో కొనుగోలు ప్రక్రియ మందకోడిగా సాగుతున్నది. గత కేసీఆర్ హయాంలో ఇలాంటి పరిస్థితి ఎన్నడూ రాలేదని, ఈ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినప్పటి నుంచే కొనుగోళ్లు సక్రమంగా జరగడం లేదని రైతులు మండిపడుతున్నారు.

**నిర్మల్ జిల్లాలో..**

ధాన్యం కొనుగోళ్ల లక్ష్యం : 1.83 లక్షల మెట్రిక్ టన్నులు
కొనుగోలు చేసింది : 47,136 మెట్రిక్ టన్నులు
కొనాల్సింది : 1,35,864 మెట్రిక్ టన్నులు

## వైభవంగా సరస్వతి అంత్య పుష్కరాలు ప్రారంభం

**భూపాలపల్లి :** సరస్వతి అంత్య పుష్కరాలు అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. పుష్కరాల తొలి రోజు గురువారం ఉదయం 5.43 గంటలకు పవిత్ర సంగంలో తొలి పుష్కర స్నానం నిర్వహించారు. ఈ పుణ్యస్నానాన్ని కంచి కామకోటి పీఠాధిపతి శ్రీ శంకర విజయేంద్ర సరస్వతి స్వాములు, ఐటి పరిశ్రమలు శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు దంపతులు, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ధార్మిక సలహాదారు గోవింద హరి తదితరులు ఆచరించారు. అలాగే భూపాలపల్లి, రంగారెడ్డి నియోజకవర్గాల శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు, మల్ రెడ్డి రంగారెడ్డి పుష్కర స్నానంలో పాల్గొన్నారు. పుష్కరాల సందర్భంగా భారీ సంఖ్యలో భక్తులు తరలి వచ్చి పవిత్ర స్నానాలు ఆచరిస్తున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా జిల్లా యంత్రాంగం అన్ని ఏర్పాట్లు చేపట్టింది. భద్రత, పారిశుధ్యం, తాగునీరు, వైద్య సేవలు, రవాణా వంటి అన్ని సదుపాయాలు ఏర్పాటు చేశారు. ఈ పుణ్యకాలంలో భక్తులు సౌకర్యవంతంగా, సురక్షితంగా పుష్కర స్నానాలు నిర్వహించుకునేలా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేస్తున్నాయని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు



## మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలు...

**కుత్బుల్లాపూర్ :** తెలంగాణ వాణఆధునిక భారత స్వాప్నికుడు, సంస్కరణల సృష్టికర్త, మాజీ ప్రధాని భారతరత్న స్వర్గీయ రాజీవ్ గాంధీ , వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించిన మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు కూన శ్రీనివాస్ గౌడ్ఈ సందర్భంగా మాట్లాడుతూ స్వర్గీయ రాజీవ్ గాంధీ శాస్త్ర సాంకేతిక, రంగాల్లో , ఐటీ , టెలికమ్యూనికేషన్ రంగాల్లో భారత దేశంలో విప్లవాత్మకమైన మార్పులను తీసుకువచ్చి భారతదేశ అభివృద్ధికి కృషి చేశారని, అతి పిన్న వయసులోనే భారత ప్రధానిగా బాధ్యతలను చేపట్టి అనేక రంగాల్లో మార్పులకు శ్రీకారం చుట్టారని, బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి ఎంతగానో కృషి చేశారని తెలియజేశారు... ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు..

## కార్మికులకు వేతనాలు పెంపు

**హైదరాబాద్ :** తెలంగాణ కార్మికులకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం గుడ్న్యూస్ చెప్పింది. కార్మికుల కనీస వేతనాలను పెంచుతున్నట్లు ప్రకటించారు. ఈ వేతనాల పెంపు కోసం ఏర్పాటు చేసిన కేబినెట్ సబ్ కమిటీ ఇచ్చిన నివేదిక ఆధారంగా తీసుకున్న నిర్ణయాలను సీఎం స్వయంగా వివరించారు. ఇక వేతనాల పెంపుతో 1.11 కోట్ల మంది కార్మికులకు మేలు కలుగుతుందని ముఖ్యమంత్రి ప్రకటించారు. మూడు కేటగిరీలుగా కార్మికులను విభజించి.. వేతనలు పెంచినట్లు తెలిపారు.రాష్ట్రంలోని కార్మికులకు రేవంత్ రెడ్డి సర్కార్ వరాల జల్లు కురిపించింది. వారికి అందే కనీస వేతనాలను పెంచుతూ నిర్ణయం తీసుకుంది. ఈ వేతనాల పెంపు జూన్ 1వ తేదీ నుంచి అమల్లోకి వస్తుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా ప్రకటించారు. ఈ నిర్ణయంతో తెలంగాణలోని 1.11 కోట్ల మంది కార్మికులకు లబ్ధి చేకూరుతుందని వెల్లడించారు. కార్మికుల హక్కులను కాపాడేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటుందని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.ఈ నేపథ్యంలోనే తెలంగాణ రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామితో కలిసి మీడియా సమావేశం నిర్వహించిన సీఎం రేవంత్ రెడ్డి.. కార్మికుల కనీస వేతనాల పెంపు నిర్ణయాలను, విధివిధానాలను వివరించారు. ఇక రాష్ట్రంలోని కార్మికులను ప్రభుత్వం మూడు జోన్లుగా విభజించింది. కార్పొరేషన్ల పరిధిలో ఉండే కార్మికులను గ్రేడ్ 1గా.. మున్సిపాలిటీ పరిధిలో ఉండే కార్మికులను గ్రేడ్ 2గా.. గ్రామీణ ప్రాంతాల్లో ఉండే కార్మికులను గ్రేడ్ 3గా పేర్కొంది.ఇక అన్ స్కిల్డ్, సెమీ స్కిల్డ్, స్కిల్డ్, హై స్కిల్డ్ అంటూ నాలుగు కేటగిరీలుగా కార్మికులను విభజించి వారికి కనీస వేతనాలను పెంచుతున్నట్లు చెప్పారు. జోన్ 1లో కనీస వేతనం ప్రస్తుతం రూ.12,750 ఉండగా.. దాన్ని రూ.16 వేలకు పెంచారు. ఇక స్కిల్డ్ కార్మికులకు రూ.13,772 గా ఉన్న జీతాలను రూ.18,500లకు పెంచారు. ఇక జోన్ 1లో సెమీ స్కిల్డ్ కార్మికులకు రూ.13,592 నుంచి రూ.17000 పెంచుతూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.గత 10 ఏళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేయని పనిని ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం రెండున్నరేళ్లలో చేసి చూపించిందని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. తెలంగాణలోని కార్మికుల సంక్షేమానికి తమ సర్కార్ కట్టుబడి ఉందని తేల్చి చెప్పారు. బీఆర్ఎస్ సర్కార్ రాష్ట్రంలోని కార్మికులను పట్టించుకోలేదని మండిపడ్డారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే.. కార్మికుల కనీస వేతనాలపై సబ్కమిటీని వేసినట్లు చెప్పారు. దీంతో కోటి 11 లక్షల మందికి మేలు జరుగుతుందని వివరించారు.

## మత్తు పదార్థాల నిర్మూలనకు టూ టౌన్ పోలీసుల ప్రత్యేక తనిఖీలు

**- ఇన్స్పెక్టర్ ఇజాజ్ఉద్దీన్**



**మహబూబ్ నగర్ :** మహబూబ్నగర్ టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో నార్కోటిక్ జాగిలం "రుద్ర" సహాయంతో టూ టౌన్ ఇన్స్పెక్టర్ ఇజాజ్ ఉద్దీన్, పోలీసు సిబ్బంది కలిసి మోటర్ లైన్స్ లోని ట్రాన్స్పోర్ట్ కార్యాలయం తో పాటు ఇతర ప్రాంతాలలో విస్తృత తనిఖీలు నిర్వహించారు. మత్తు పదార్థాల అమ్మకం, కొనుగోలు, రవాణా మరియు వినియోగం జరగకుండా నిరోధించేందుకు ఈ తనిఖీలు చేపట్టినట్లు తెలిపారు. అదేవిధంగా పాన్ షాపులు, కిరాణా దుకాణాల యజమానులకు 18 సంవత్సరాల లోపు పిల్లలకు ఎలాంటి టొబాకో ఉత్పత్తులు, గుట్కా, సిగరెట్లు విక్రయించరాదని స్పష్టమైన సూచనలు ఇవ్వడం జరిగింది. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సందర్భంగా టూ టౌన్ ఇన్స్పెక్టర్ ఇజాజ్ ఉద్దీన్ మాట్లాడుతూ, యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, మత్తు పదార్థాలు ఆరోగ్యాన్ని మాత్రమే కాకుండా కుటుంబాలను మరియు సమాజాన్ని కూడా నాశనం చేసే ప్రమాదకరమైన వ్యసనమని తెలిపారు. జిల్లాలో మత్తు పదార్థాల నిర్మూలనకు పోలీస్ శాఖ కట్టుదిట్టమైన చర్యలు కొనసాగిస్తోందని, ప్రజలు కూడా అనుమానాస్పద వ్యక్తులు లేదా చట్టవిరుద్ధ కార్యకలాపాలపై వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు

## గురుకులాలు అద్భుతంగా పని చేస్తున్నాయి

**హైదరాబాద్ :** మహాత్మా జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాలల పదవ తరగతి, ఇంటర్మీడియట్ ఫలితాలపై ప్రిన్సిపల్ లతో మంత్రి పొన్నం ప్రభాకర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో బీసీ సంక్షేమ శాఖ సెక్రటరీ బాలమయాదేవి,మహాత్మా జ్యోతిరావు పూలే గురుకులాల సెక్రటరీ సైదులు, ఆర్సీవో లు,ప్రిన్సిపల్ లు,ఇతర అధికారులు పాల్గోన్నారు. 100 శాతం అత్యుత్తమ ఫలితాలు సాధించిన గురుకులాల పాఠశాలల ప్రిన్సిపల్ లను మంత్రి సత్కరించారు. మంత్రి మాట్లాడుతూ మహాత్మా జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాలలో 100 శాతం పదవ తరగతి, ఇంటర్మీడియట్ ఫలితాలు సాధించిన పాఠశాలల ప్రిన్సిపాల్ లకు అభినందనలు ఫలితాలు తక్కువగా వచ్చిన గురుకుల పాఠశాలలు ఈసారి మరిన్ని మంచి ఫలితాలు సాధించేలా పని చేయాలి. గతంలో 327 స్కూల్ లలో 301 స్కూల్ లో ప్రైవేట్ భవనాల్లో ఉన్నాయని అన్నారు. ప్రభుత్వం విద్యకు ప్రాధాన్యత ఇస్తుంది గురుకులాలు అద్భుతంగా పని చేస్తున్నాయి అన్ని రకాల మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నాం. ప్రభుత్వం మెస్ ఛార్జీలు కాస్మొటిక్ చార్జీలు పెంచుకున్నాం. ప్రిన్సిపల్ లకు అభినందనలు. పిల్లల తల్లిదండ్రులు ప్రభుత్వం మీద విశ్వాసంతో,అధ్యాపకుల విశ్వాసంతో పంపిస్తున్నారు. పిల్లలు బాధ్యతగా ఎదగాలని స్కూల్స్ లలో పంపిస్తున్నారు మంచైనా,చెడైనా మీరే దిక్సూచి. విద్యా బోధన,క్రీడల అంశాలు, సైన్స్, కరికులం యాక్టివిటీస్ అన్ని అంశాలపై విద్యార్థులకు పట్టు సాధించేలా కృషి చేయాలి 2026-27 సంవత్సరాన్ని మరింత సమర్థవంతంగా విజయాలు సాధించాలని అన్నారు.

## కొత్త పెన్షన్ల మంజూరు పై ప్రభుత్వం కీలక ప్రకటన ఈ సారి వీరికే, పంపిణీ ముహూర్తం

**హైదరాబాద్ :** తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది కొత్త పెన్షన్లు,ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డుల కోసం నిరీక్షిస్తున్న వారికి తీపి కబురు అందించింది.ఇప్పటికే వీటి కోసం దరఖాస్తు చేసుకొని ప్రభుత్వ నిర్ణయం కోసం వేచి చూస్తున్న వారి సంఖ్య గణనీయంగా ఉంది. కాగా, బడ్జెట్ లో ఇప్పటి కే ప్రకటించిన రెండు లక్షల పెన్షన్ల తో పాటుగా రేషన్ కార్డుల పంపిణీకి ప్రభుత్వం ముహూర్తం నిర్ణయించింది. దరఖాస్తులు అర్హతల పైనా నిర్ణయం తీసుకుంది. ఇదే సమయంలో ప్రభుత్వం వీటికి సంబంధించి మరో ముఖ్య నిర్ణయంతో ముందుకు వెళ్తోంది.తెలంగాణలో కొత్త పెన్షన్లు, ఇందిరమ్మ ఇళ్లు,రేషన్ కార్డుల కోసం వేచి చూస్తున్న లబ్దిదారులకు ప్రభుత్వం కీలక అప్డేట్ ఇచ్చింది. తెలంగాణ అవతరణ దినోత్సవం సందర్భంగా జూన్ 2 నుంచి రెండు లక్షల మందికి కొత్త పింఛన్లు మంజూరు చేస్తామని కార్మిక, గనుల శాఖ మంత్రి గడ్డం వివేక్ ప్రకటించారు. పదేళ్ల కాలంలో బీఆర్ఎస్ ప్రభుత్వం అర్హులైన వారికి పింఛన్లు మంజూరు చేయలేదని ఆరోపించారు. రాష్ట్రంలో నూతనంగా 2లక్షల మందికి పింఛన్లు మంజూరు కోసం బడ్జెట్లో కేటాయింపులు జరిగాయని పేర్కొన్నారు.

## బిజినెస్

### తగ్గిన ఓలా ఎలక్ట్రిక్ నష్టం.. తొలిసారి పాజిటివ్ క్యాష్ ఫ్లో




**న్యూఢిల్లీ:** ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహన సంస్థ ఓలా ఎలక్ట్రిక్ గత ఆర్థిక సంవత్సరం (2025--26) నాలుగో త్రైమాసికం (క్యూ4)లో రూ.500 కోట్ల ఏకీకృత నికర నష్టాన్ని ప్రకటించింది. అయితే, అంతక్రితం ఏడాది ఇదే క్వార్టర్‌లో నమోదైన రూ.870 కోట్ల నష్టంతో పోలిస్తే ఈసారి నష్టం 42.5 శాతం తగ్గింది. ఆదాయం 57 శాతం క్షీణించి రూ.611 కోట్ల నుంచి రూ.265 కోట్లకు దిగజారింది. ఆదాయం తగ్గినా, స్థూల మార్జిన్లు మెరుగయ్యాయి. ఇవి వార్షిక ప్రాతిపదికన 13.7% నుంచి 38.5 శాతానికి చేరాయి. పీఎల్ఐ ప్రోత్సాహకాలు, మెరుగైన స్థూల మార్జిన్లు, కఠినమైన వ్యయ నియంత్రణ కారణంగా కంపెనీ చరిత్రలో తొలిసారిగా కార్యకలాపాల నగదు ప్రవాహం పాజిటివ్‌గా మారి క్యూ4లో రూ.91 కోట్లుగా నమోదైంది. ఆటోమొబైల్ వ్యాపారం నుంచి రూ.213 కోట్ల ఆపరేటింగ్ క్యాష్ ఫ్లో, రూ.173 కోట్ల ఫ్రీ క్యాష్ ఫ్లో (ఎఫ్‌సీఎఫ్) నమోదయ్యాయి. మార్చి త్రైమాసికంలో మొత్తం 20,256 ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహనాలను కంపెనీ విక్రయించింది. ఇక పూర్తి 2025--26 ఆర్థిక సంవత్సరానికి గాను కంపెనీ మొత్తం రూ.2,253 కోట్ల ఆదాయాన్ని ఆర్జించగా.. రూ.1,833 కోట్ల ఏకీకృత నికర నష్టాన్ని నమోదు చేసింది. గత ఆర్థిక సంవత్సరం మొత్తంలో ఓలా ఎలక్ట్రిక్ మొత్తం 1,73,794 ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహనాలను డెలివరీ చేసింది.

### ఐపీఎల్ వెలుగులో బెట్టింగ్ 'చీకటి ఆట'!

ఐపీఎల్ సీజన్‌ను ఆసరాగా చేసుకుని భారతీయ క్రికెట్ అభిమానులను పెద్ద ఎత్తున ముంచేస్తున్న ఒక భారీ అక్రమ బెట్టింగ్ నెట్‌వర్క్‌ను ప్రముఖ సైబర్ ఇంటెలిజెన్స్ సంస్థ 'క్లౌడ్‌సెక్' బట్టబయలు చేసింది. క్లోన్-స్క్రిప్ట్ ప్లాట్‌ఫారమ్‌లు, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ డీప్‌ఫేక్స్, హ్యాక్ చేసిన ప్రభుత్వ వెబ్‌సైట్లు, మనీ లాండరింగ్ నెట్‌వర్క్‌ల సహాయంతో ఈ ముఠా ఇంతటి భారీ దోపిడీకి పాల్పడుతున్నట్లు సంస్థ తన తాజా పరిశోధనలో వెల్లడించింది. గత వారమే ఐపీఎల్ వీక్షకులను లక్ష్యంగా చేసుకుని నడుస్తున్న నకిలీ స్ట్రీమింగ్ ప్లాట్‌ఫారమ్‌లను గుర్తించిన క్లౌడ్‌సెక్, తాజాగా ఈ అక్రమ బెట్టింగ్ ఎకానమీ వెనుక ఉన్న చీకటి ప్రపంచాన్ని పూర్తిగా మ్యాప్ చేసింది. 1,200కు పైగా నకిలీ డొమైన్లు: ప్రస్తుత ఐపీఎల్ సీజన్‌లో అక్రమ బెట్టింగ్ ప్లాట్‌ఫారమ్‌లను ప్రోత్సహించడానికి 1,200 కంటే ఎక్కువ వెబ్‌సైట్ డొమైన్లు యాక్టివ్‌గా పనిచేస్తున్నట్లు క్లౌడ్‌సెక్ గుర్తించింది. ఒక్క బ్యాకెండ్.. 25 వెబ్‌సైట్లు: పరిశోధకులు ఒక అక్రమ ప్లాట్‌ఫారమ్ అడ్మిన్ ప్యానెల్‌ను యాక్సెస్ చేయగా, కేవలం ఒకే ఒక్క బ్యాకెండ్ సిస్టమ్ నుండి 25కు పైగా వేర్వేరు బెట్టింగ్ వెబ్‌సైట్లను నడుపుతున్నట్లు తేలింది. దీని ద్వారా యూజర్ల డిపాజిట్లు, బెట్టింగులు, విత్‌డ్రా రిక్వెస్ట్‌లను నిందితులు పూర్తిగా నియంత్రిస్తున్నారు. రూ. 4.65 కోట్ల విత్‌డ్రా నిరాకరణ: మే 2025 నుండి మే 2026 మధ్య కాలంలో, ఈ ఒక్క ప్లాట్‌ఫారమ్‌లోనే వినియోగదారులు చేసుకున్న 9,300 లకు పైగా డబ్బు విత్‌డ్రా రిక్వెస్ట్‌లను ఏజెంట్లు ఉద్దేశపూర్వకంగా తిరస్కరించారు.

# ఫోర్బ్స్ బిలియనీర్స్.. జాబితాలో 229 మంది భారతీయులు!



ఇంటర్నేషనల్ మార్కెట్‌లో రూపాయి విలువ క్షీణించినప్పటికీ భారత బిలియనీర్‌లు సరికొత్త రికార్డులు సృష్టిస్తున్నారు. ఫోర్బ్స్ ప్రపంచ బిలియనీర్ల జాబితా-2026 ప్రకారం.. భారత్ నుంచి రికార్డు స్థాయిలో 229 మంది జాబితాలో చోటు దక్కించుకున్నారు. వీరి మొత్తం ఆస్తుల విలువ తొలిసారి లక్ష కోట్ల డాలర్ల మార్కును దాటడం విశేషం. ఈసారి రికార్డు స్థాయిలో 30 మంది కొత్తవారు ఈ జాబితాలోకి ఎంట్రీ ఇచ్చారు. భారత్‌లోనే కాకుండా ఆసియాలోనే అత్యంత ధనవంతుడిగా ముకేశ్ అంబానీ తన స్థానాన్ని నిలబెట్టుకున్నారు. మొత్తం 99.7 బిలియన్ డాలర్ల సంపదతో ఆయన దేశంలో మొదటి స్థానంలో ఉండగా మౌలిక సదుపాయాల రంగ దిగ్గజం గౌతమ్ అదానీ 63.8 బిలియన్ డాలర్ల ఆస్తితో రెండో స్థానంలో ఉన్నారు. దేశవ్యాప్తంగా ఏఐ మౌలిక సదుపాయాలను నిర్మించేందుకు ఈ రెండు గ్రూపులు కలిపి ఏకంగా 210 బిలియన్ డాలర్ల భారీ పెట్టుబడులు పెట్టనున్నట్లు ప్రకటించాయి. ఇక ఓపీ జిందాల్ గ్రూప్ అధినేత్రి సావిత్రి జిందాల్ 39.1 బిలియన్ డాలర్ల సంపదతో దేశంలోనే అత్యంత ధనవంతురాలైన మహిళగా నిలిచారు. ఓవరాల్‌గా ఆమెకు మూడో స్థానం దక్కింది. కోటక్ మహీంద్రా బ్యాంక్ వ్యవస్థాపకుడు ఉదయ్ కోటక్ 14.4 బిలియన్ డాలర్ల ఆస్తితో పదో స్థానంలో నిలిచి ఈ టాప్ గ్రూపులోకి ప్రవేశించారు. భారతీయ ఎడ్‌టెక్ రంగంలో ఈసారి సరికొత్త సంచలనం నమోదైంది. ప్రముఖ ఎడ్యుకేషన్ ప్లాట్‌ఫామ్ 'ఫిజిక్స్ వాలా' కో-ఫౌండర్లు అలఖ్ పాండే, ప్రతీక్ బూబ్ ఈసారి బిలియనీర్ల జాబితాలో స్థానం సంపాదించారు. గత ఏడాది నవంబర్‌లో వచ్చిన తమ కంపెనీ ఐపీఓ సూపర్ హిట్ కావడంతో ఈ ఇద్దరు కుబేరుల క్లబ్‌లోకి అడుగుపెట్టారు. ఇక ఈ ఏడాది ఫోర్బ్స్ జాబితాలో చోటు దక్కించుకున్న అత్యంత పిన్న వయస్కుడైన భారతీయుడిగా అరవింద్ శ్రీనివాస్ (31) రికార్డు సృష్టించారు. జెఫ్ బెజోస్ మద్దతుతో నడుస్తున్న 'పెర్‌ప్లెక్సిటీ' ఏఐ సెర్చ్ స్టార్టప్ కో-ఫౌండర్ అయిన ఈయన శాన్‌ఫ్రాన్సిస్కోలో ఉంటున్నారు. కొన్నేళ్ల విరామం తర్వాత 'పేటీఎమ్' వ్యవస్థాపకుడు విజయ్ శేఖర్ శర్మ మళ్లీ బిలియనీర్ల జాబితాలోకి పునరాగమనం చేశారు. మరోవైపు 'ఓలా క్యాబ్స్' ఫౌండర్ భవీష్ అగర్వాల్‌తోపాటు మరో ఏడుగురు ఈసారి బిలియనీర్ల హోదాను కోల్పోయారు.

**భారత టాప్-10 బిలియనీర్‌లు వీళ్లే..**

1. ముకేశ్ అంబానీ - 99.7 బిలియన్ డాలర్‌లు, 2. గౌతమ్ అదానీ - 63.8 బిలియన్ డాలర్‌లు, 3. సావిత్రి జిందాల్ - 39.1 బిలియన్ డాలర్‌లు, 4. లక్ష్మీ మిట్టల్ - 31.0 బిలియన్ డాలర్‌లు, 5. శివ్ నాడార్ - 30.9 బిలియన్ డాలర్‌లు, 6. సైరస్ పూనావాలా - 27.0 బిలియన్ డాలర్‌లు, 7. దిలీప్ సంఘ్వీ - 25.6 బిలియన్ డాలర్‌లు, 8. కుమార్ బిర్లా - 21.1 బిలియన్ డాలర్‌లు, 9. రాధాకిషన్ దమానీ - 15.7 బిలియన్ డాలర్‌లు, 10. ఉదయ్ కోటక్ - 14.4 బిలియన్ డాలర్‌లు.

# నష్టాల్లో ముగిసిన భారతీయ స్టాక్ మార్కెట్.. సెన్సెక్స్ 135, నిఫ్టీ 5 పాయింట్లు పతనం



భారతీయ స్టాక్ మార్కెట్లు గురువారం నష్టాల్లో ముగిశాయి. బీఎస్ఈ సెన్సెక్స్ 135.03 పాయింట్లు నష్టపోయి, 75,183.36 పాయింట్ల వద్ద ముగిసింది. ఎన్ఎస్ఈ నిఫ్టీ కూడా స్వల్పంగా.. అంటే 4.30 పాయింట్లు నష్టపోయి 23,789 పాయింట్ల వద్ద ముగిసింది. ఉదయం ట్రేడింగ్ లాభాల్లోనే కొనసాగింది. సెన్సెక్స్ ఒకదశలో 500 పాయింట్లు పెరిగింది. ఉదయం లాభాల్లో ప్రారంభమైన మార్కెట్ చివరికి నష్టాల్లో ముగిసింది. క్రూడాయిల్ ధరలు తగ్గడం, ఇరాన్‌తో చర్చలు జరుగుతాయని ట్రంప్ ప్రకటించడం ఉదయం మార్కెట్‌కు కలిసొచ్చింది. ఆర్బీఐ రేట్లు పెంచుతుందనే భయం, ద్రవ్యోల్బణం పెరుగుదల, అంతర్జాతీయ పరిణామాలు వంటివి మార్కెట్ నష్టాలకు కారణాలు. ఐటీ, ఎఫ్ఎంసీజీ షేర్లపై ఒత్తిడి పెరగడంతో మార్కెట్ ప్రభావితమైంది. సెన్సెక్స్ 30 సూచీలో బజాజ్ ఫైనాన్స్, టెక్ మహీంద్రా, బజాజ్ ఫిన్‌సర్వ్, ఇన్ఫోసిస్, హిందుస్తాన్ యునీలీవర్ షేర్లు నష్టపోయాయి. అల్ట్రాటెక్, ఇండిగో, అదానీ పోర్ట్స్, ట్రెంట్, బీఈఎల్ షేర్లు లాభాలు చవిచూశాయి. నిఫ్టీ స్మాల్‌క్యాప్ 100 ఇండెక్స్ 0.63 శాతం పెరిగింది. అంతర్జాతీయ మార్కెట్లో క్రూడాయిల్ ధర స్వల్పంగా తగ్గింది. బ్యారెల్ క్రూడాయిల్ ధర 104 డాలర్ల వద్ద కొనసాగింది. బంగారం ఔన్స్ ధర 4518 డాలర్ల వద్ద కొనసాగింది. మరోవైపు గురువారం రూపాయి స్వల్పంగా లాభపడింది. డాలర్‌తో రూపాయి 63 పైసలు బలపడి 96.23కు చేరింది.

# నిరాశపరిచారు టీమిండియా సెలక్టర్లపై విమర్శలు




టీమిండియా సెలక్షన్ కమిటీ తీరును ప్రముఖ కామెంటేటర్ హర్షా భోగ్లే విమర్శించాడు. దేశవాళీ క్రికెట్‌లో సత్తా చాటే ఆటగాళ్లను విస్మరించడం ఎంతమాత్రం తగదన్నాడు. అఫ్గనిస్తాన్‌తో ఏకైక టెస్టుకు జమ్మూ కశ్మీర్ ఎక్స్‌ప్రెస్ ఆకిబ్ నబీని ఎంపిక చేయకపోవడం తనను తీవ్రంగా నిరాశపరిచిందని ఈ సందర్భంగా పేర్కొన్నాడు. ఐపీఎల్-2026 ముగిసిన వెంటనే భారత జట్టు అంతర్జాతీయ క్రికెట్ (జూన్ 6 నుంచి)తో బిజీ కానుంది. ఇందులో భాగంగా తొలుత స్వదేశంలో అఫ్గనిస్తాన్ ఒక టెస్టు, మూడు వన్డేలు ఆడనుంది. ఇందుకు సంబంధించి భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) జట్లను ప్రకటించింది.

**గుర్నూర్ బ్రార్‌కు తొలిసారి పిలుపు**

ప్రధాన పేసర్ జస్‌ప్రీత్ బుమ్రాకు విశ్రాంతినివ్వగా.. గుర్నూర్ బ్రార్ తొలిసారి టెస్టు జట్టులో చోటు దక్కించుకున్నాడు. మహ్మద్ సిరాజ్, ప్రసిద్ కృష్ణతో కలిసి పేస్ దళంలో చేరాడు. అయితే, మెజారిటీ మంది విశ్లేషకులు అఫ్గన్‌తో టెస్టుకు ఆకిబ్ నబీని తప్పక ఎంపిక చేస్తారని భావించారు. కానీ సెలక్టర్లు మాత్రం అతడికి మొండిచేయి చూపారు. ఈ నేపథ్యంలో ఆకిబ్ నబీ పట్ల సెలక్షన్ కమిటీ వ్యవహారశైలిపై హర్ష్ భోగ్లే అసంతృప్తి వ్యక్తం చేశాడు. "ఈ జట్టులో ఆకిబ్ నబీ తప్పక ఉంటాడని నేను విశ్వసించాను. అతడి గురించి చర్చ కూడా జరిగింది.

**అతడిని ఎందుకు ఎంపిక చేయలేదు?**

అతడి బౌలింగ్‌లో తగినంత పేస్ ఉందా? లేదా? అన్న విషయంతో నాకు సంబంధం లేదు. బౌలింగ్ చేస్తున్న సమయంలో అతడు బ్యాలెన్స్ చేసుకుంటున్నాడా? లేదా? అన్నది కూడా నాకు అక్కర్లేదు. ఫస్ట్‌క్లాస్ క్రికెట్‌లో రెండేళ్లలో అతడు వందకు పైగా వికెట్లు కూల్చాడు. అలాంటి బౌలర్‌కు ప్రోత్సాహం అందించడం కనీస బాధ్యత. అతడిని ఎంపిక చేసి ఉంటే దేశీ క్రికెట్లో సత్తా చాటే ఆటగాళ్లకు మంచి బూస్టప్ లభించేది. టెస్టుల్లో రాణించాలనే కసి మరింత పెరిగేది. అఫ్గన్‌తో టెస్టులో తుదిజట్టులో ఆకిబ్ నబీకి చోటు ఇవ్వకున్నా పర్లేదు. కానీ పదిహేను మంది సభ్యుల జట్టుకు మాత్రం అతడిని ఎంపిక చేయాల్సింది. అతడికి ఫిట్‌నెస్ సమస్యలు కూడా లేవు.

**ఏం మెసేజ్ ఇస్తు న్నారు?**

దేశీ క్రికెట్లో ఓ బౌలర్‌గా ఎంతగా రాణించాలో.. అంతా చేసి చూపాడు. బ్యాటింగ్ ఆర్డర్‌లో తొమ్మిదో స్థానంలో మెరుగ్గా ఆడగలడు. అయినప్పటికీ అతడిని ఎంపిక చేయకపోవడం నిజంగా నిరాశాజనకం. ఈ సెలక్షన్ కమిటీకి ఆకిబ్ నబీని ఎంపిక చేయకపోవడానికి గల కారణాలు ఎన్నో ఉండి ఉంటాయి. కానీ వారి చర్యల ద్వారా ఇచ్చే సందేశం మాత్రం సరిగ్గా లేదు" అని హర్షా భోగ్లే యూట్యూబ్ చానెల్ వేదికగా తన అభిప్రాయాలు పంచుకున్నాడు. కాగా 2025-26 సీజన్‌లో పది మ్యాచ్‌లలో ఆకిబ్ నబీ జమ్మూ కశ్మీర్ తరఫున 60 వికెట్లు తీశాడు. తన జట్టు తొలిసారి రంజీ ట్రోఫీ గెలవడంలో కీలక పాత్ర పోషించాడు. ఇక అంతకుముందు సీజన్లో ఆకిబ్.. 44 వికెట్లతో సత్తా చాటాడు.

### పాండ్యాకు మ్యాచ్ ఫీజులో భారీ కోత.. ఒక డీమెరిట్ పాయింట్..!



ఐపీఎల్ పంతొమ్మిదో సీజన్‌లో నాయకుడిగా, ఆటగాడిగా దారుణంగా విఫలమైన హార్దిక్ పాండ్యాకు జరిమానా పడింది. ఐపీఎల్ నియమావళిని ఉల్లఘించినందుకు అతడు మ్యాచ్ ఫీజులో 10 శాతం కోల్పోనున్నాడు. మ్యాచ్ సమయంలో క్రికెట్ వస్తువులు(బ్యాట్, బంతి, వికెట్లు, గ్లోవ్స్, బెయిల్స్) పట్ల దురుసుగా ప్రవర్తించినందుకు అతడికి రిఫరీ రాజీవ్ సేథ్ జరిమానా విధించాడు. అసలేం జరిగిందంటే.. ఈడెన్ గార్డెన్స్‌లో బుధవారం కోల్‌కతా నైట్ రైడర్స్, ముంబై ఇండియన్స్ ఢీకొన్నాయి. కోల్‌కతా ఇన్నింగ్స్ సమయంలో 10వ ఓవర్ వేసిన పాండ్యా.. నాలుగో బతికి రనప్ కోసం నడుచుకుంటూ వెళ్తూ చేతితో బెయిల్స్‌ను నెట్టేస్తున్నట్లు బలంగా తాకాడు. దాంతో, అవి కిందపడిపోయాడు. అతడి చర్యను తీవ్రంగా పరిగణించిన పాండ్యాను విచారణకు పలిచాడు రిఫరీ రాజీవ్ సేథ్. ఐపీఎల్ నియమావళిలోని ఆర్టికల్ 2.2ను పాండ్యా ఉల్లంఘించాడని రిఫరీ తెలుపగా.. తాను నేరం చేశానని ముంబై కెప్టెన్ అంగీకరించాడు. దాంతో, రిఫరీ అతడికి మ్యాచ్ ఫీజులో 10 శాతం జరిమానా విధించాడు. ఒక డీమెరిట్ పాయింట్ కూడా కేటాయించాడు. కోల్‌కతా చేతిలో ఘోర ఓటమి అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. సీజన్ ఆసాంతం పేలవ ఫీల్డింగ్ తమ కొంపముంచిందని పాండ్యా తెలిపాడు.

**రాజస్థాన్ రాయల్స్‌తో**

ఐదుసార్లు ఛాంపియన్ ముంబై ఇండియన్స్ 19వ సీజన్‌లో అనూహ్య తడబాటుతో ప్లే ఆఫ్స్ నుంచి నిష్క్రమించింది. లీగ్ దశను హ్యాట్రిక్ విజయాలతో ముగిద్దామనుకుంటే కోల్‌కతా నైట్ రెడర్స్ ముంబైని దెబ్బకొట్టింది. ఈడెన్ గార్డెన్స్‌లో హార్దిక్ పాండ్యా బృందాన్ని 147కే నిలువరించిన కేకేఆర్ స్వల్ప లక్ష్యాన్ని 18.5 ఓవర్లలోనే ఛేదించి నాకౌట్ అవకాశాల్ని మెరుగుపరచుకుంది. చివరి లీగ్ మ్యాచ్‌లో రాజస్థాన్ రాయల్స్‌తో మే 24న ముంబై తలపడనుంది.


## స్పోర్ట్స్

### ఒకప్పుడు కలిసి ఆడారు.. ఇప్పుడు గురుశిష్యులుగా..!




ఫ్రెంచ్ ఓపెన్ ప్రారంభానికి ముందే నొవాక్ జకోవిచ్ కొత్త కోచ్‌ను నియమించుకున్నాడు. ఏడాది కాలంగా కోచ్ లేకుండానే ఆడుతున్న జొకో సెర్బియాకే చెందిన విక్టర్ ట్రాయ్‌స్కీ (ఎఱనిశీతీ ్తీశీఱషఎఱ)ను హెడ్‌కోచ్‌గా పరిచయం చేశాడు. ఒకప్పుడు స్నేహితులైన ఈ ఇద్దరూ ఇప్పుడు గురు శిష్యులుగా కొత్త ప్రయాణం మొదలెట్టనున్నారు. విక్టర్‌ను కోచ్‌గా తీసుకున్న విషయాన్ని బుధవారం జకోవిచ్ ఇన్‌స్టాగ్రామ్ పోస్ట్ ద్వారా వెల్లడించాడు. రెండేళ్ల క్రితమే 24వ గ్రాండ్‌స్లామ్ టైటిల్ సాధించిన జకోవిచ్.. 25వ ట్రోఫీ కోసం నిరీక్షిస్తున్నాడు. మే 22న 39వ వసంతంలో అడుగుపెట్టనున్న ఈ స్టార్ ఆటగాడు.. కొన్నిరోజులుగా ఊరిస్తున్న 25వ గ్రాండ్‌స్లామ్ గెలవాలనే కసితో ఉన్నాడు. అందుకోసం.. ఈ తరం కుర్రాళ్లు జన్నిక్ సిన్నర్, అల్కరాజ్‌లను ధీటుగా ఎదుర్కొనేందుకు, తన ఆటను మరింత సానబెట్టుకునేందుకు అతడు కొత్త కోచ్‌ను నియమించుకున్నాడు. ఒకప్పుడు స్నేహితుడు, సహచరుడు అయిన విక్టర్ ట్రాయ్‌స్కీని నూతన కోచ్‌గా అందరికీ పరిచయం చేశాడు జకో. 'నా స్నేహితుడు, సహచరుడు, ఇప్పుడు కోచ్. విక్టర్ టాయ్‌స్కీకి స్వాగతం' అని ఇన్‌స్టాగ్రామ్‌లో జకోవిచ్ పోస్ట్ పెట్టాడు. రొలాండ్ గరోస్ టోర్నమెంట్‌తో గురు శిష్యులుగా వీరిద్దరి జర్నీ మొదలవ్వనుంది. మాజీ టెన్నిస్ ఆటగాడైన విక్టర్‌కు ప్రస్తుతం 40 ఏళ్లు. జకోవిచ్‌తో కలిసి సెర్బియా జట్టుకు పదేళ్లకు పైగా కలిసి ఆడిన విక్టర్ వీడ్కోలు అనంతరం కోచ్ అవతారమెత్తాడు. జకో కోచింగ్ బృందంలో ఒకడిగా చేరిన విక్టర్.. అతడి ఒలింపిక్ పసిడి కలను సాకారం చేశాడు. ఈసారి హెడ్‌కోచ్‌గా వచ్చిన విక్టర్ తన శిష్యుడికి 25వ గ్రాండ్‌స్లామ్ టైటిల్ కట్టబెట్టాలనే పట్టుదలతో ఉన్నాడు. మే 24 ఆదివారం నుంచి ఫ్రెంచ్ ఓపెన్ ప్రారంభమవ్వనుంది.

# రియల్ పహిల్వాన్స్.. వాళ్లను బతిమాలాల్సి వచ్చింది



మెగా ఫ్యాన్స్ ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తోన్న చిత్రం పెద్ది. ఈ మూవీ రామ్ చరణ్ డిఫరెంట్ పాత్రల్లో అభిమానులను మెప్పించనున్నారు. ఉ?ప్పెన ఫేమ్ బుచ్చిబాబు డైరెక్షన్‌లో వస్తోన్న ఈ సినిమా జూన్ 4న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇప్పటికే ట్రైలర్ రిలీజ్ కాగా.. ఆడియన్స్ నుంచి అద్భుతమైన రెస్పాన్స్ వస్తోంది. ఏ క్రీడ ఆడాలన్నా పెద్దినే అనే స్పోర్ట్స్ కాన్సెప్ట్ ట్రైలర్ చూస్తేనే అర్థమవుతోంది. ఈ మూవీని స్పోర్ట్స్ బ్యాక్‌డ్రాప్‌లో తెరకెక్కించిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం పెద్ది మూవీ ప్రమోషన్లతో బిజీగా ఉన్నారు. ఈ సందర్భంగా డైరెక్టర్ బుచ్చిబాబుతో రామ్ చరణ్ తన అనుభవాలను పంచుకున్నారు. ముఖ్యంగా రెజ్లర్లతో సీన్ల గురించి వివరించారు. ఇసుకలో, ఎండలో షూటింగ్ చాలా కష్టంగా అనిపించలేదా అని బుచ్చిబాబ.. చెర్రీని ప్రశ్నించారు. దీనికి రామ్ చరణ్ బదులిస్తూ నేనైతే చాలా బాగా ఎంజాయ్ చేశానని అన్నారు. కష్టమైన పనిని ఇష్టంగా చేస్తే ఎలాంటి అలసట రాదన్నారు. అయితే కుస్తీలో చేయి పట్టి అదురు రావడంతో మా పాపను కూడా ఎత్తుకోలేకపోయానని తెలిపారు. మీరు నిజమైన పహిల్వాన్లను పెట్టారని రామ్ చరణ్ అన్నారు. వాళ్లు నటించమంటే.. రియల్‌గా ఆడేస్తున్నారని రామ్ చరణ్ గుర్తు చేశారు. తర్వాత మళ్లీ సారీ చెబుతున్నారని తెలిపారు. ఎందుకంటే వాళ్లలో నిజమైన స్పోర్ట్స్ మ్యాన్ స్పిరిట్ అనేది వాళ్లలో ఉంటుందని చెర్రీ వివరించారు. యాక్టింగ్ చేయమంటే వారికి అది రాదని అన్నారు. కాగా.. ఈ చిత్రంలో బాలీవుడ్ బ్యూటీ జాన్వీ కపూర్ హీరోయిన్‌గా కనిపించనుంది. ఈ మూవీలో శృతిహాసన్ స్పెషల్ సాంగ్‌లో మెప్పించనుంది.





# 'డ్రాగన్' మూవీ క్రేజీ అప్‌డేట్.. ఎన్టీఆర్ తమ్ముడిగా బాలీవుడ్ నటుడు సిద్ధాంత్ గుప్తా!

జూనియర్ ఎన్టీఆర్, ప్రశాంత్ నీల్ కాంబినేషన్‌లో వస్తున్న మోస్ట్ అవేటెడ్ పాన్-ఇండియా యాక్షన్ ఎపిక్ 'డ్రాగన్' సినిమాకు సంబంధించి ఒక క్రేజీ అప్‌డేట్ సోషల్ మీడియాలో ప్రస్తుతం వైరల్‌గా మారింది. ఈ సినిమాలో ఒక కీలకమైన పాత్ర కోసం మొదట మలయాళ స్టార్ హీరో టోవినో థామస్‌ను అనుకున్న సంగతి తెలిసిందే. అయితే ఈ సినిమాకు చాలా ఎక్కువ రోజులు కాల్‌షీట్స్ కేటాయించాల్సి రావడం, దానివల్ల తన మిగతా మలయాళ ప్రాజెక్టులు ఇబ్బంది పడకూడదనే ఉద్దేశంతో టోవినో ఈ ప్రాజెక్ట్ నుంచి తప్పుకోగా.. అతడి పోషించే పాత్రలో బాలీవుడ్ నటుడు సిద్ధాంత్ గుప్తా నటించినట్లు తెలుస్తుంది. 'జుబిలీ', 'ఫ్రీడమ్ ఎట్ మిడ్‌నైట్' వంటి వెబ్ సిరీస్‌లతో మెప్పించిన సిద్ధాంత్ గుప్తా ఈ చిత్రంతోనే టాలీవుడ్‌లోకి గ్రాండ్‌గా ఎంట్రీ ఇవ్వబోతున్నాడు. ఈ చిత్రంలో సిద్ధాంత్ గుప్తా 'బాబీ సర్కార్' అనే పాత్రలో కనిపించబోతుండగా.. ఆఫ్ఘన్ ట్రేడింగ్ కంపెనీకి 'వజీర్' (ముఖ్య సూత్రధారి)గా వ్యవహరించే ఈ క్యారెక్టర్, సినిమాలో ఎన్టీఆర్ పోషిస్తున్న 'లూగర్' అనే పాత్రకు సోదరుడిగా ఉంటుందని సమాచారం. మైత్రీ మూవీ మేకర్స్ ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న ఈ చిత్రంలో ఎన్టీఆర్ అత్యంత క్రూరమైన స్మగ్లింగ్ సిండికేట్ అసోసియేట్ పాత్రలో కనిపించబోతున్నారు. అనిల్ కపూర్ రఘువీర్ రాథోడ్‌గా నటిస్తుండగా, రుక్మిణి వసంత్ హీరోయిన్‌గా నటిస్తోంది. బిజు మీనన్, ఖుష్బూ ఇతర ముఖ్య పాత్రలు పోషిస్తున్న ఈ చిత్రానికి రవి బస్రూర్ సంగీతాన్ని అందిస్తున్నారు. భారీ అంచనాలున్న ఈ యాక్షన్ విజువల్ వండర్ జూన్ 11, 2027న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలోకి రానుంది.



# క్రైమ్ థ్రిల్లర్‌గా బాబీ డియోల్ 'బందర్'.. ట్రైలర్ విడుదల!

బాలీవుడ్ స్టార్ నటుడు బాబీ డియోల్ ప్రధాన పాత్రలో నటిస్తున్న యాక్షన్ క్రైమ్ థ్రిల్లర్ బందర్ 'యానిమల్' సినిమాతో గ్లోబల్ స్థాయిలో తన పవర్‌ఫుల్ నటనతో ఆకట్టుకున్న బాబీ డియోల్, మరోసారి అంతకు మించిన ఇంటెన్స్ రోల్‌లో ఈ చిత్రం ద్వారా ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. తాజాగా ఈ సినిమా ట్రైలర్‌ను విడుదల చేసింది చిత్రయూనిట్. ట్రైలర్ చూస్తుంటే.. బాబీ డియోల్ ఈ సినిమాలో ఓ రాక్ స్టార్‌గా, విలాసవంతమైన జీవితాన్ని గడిపే 'ప్లేబాయ్' పాత్రలో కనిపిస్తున్నాడని తెలుస్తుంది. అయితే, అంతా సాఫీగా సాగిపోతున్న సమయంలో అతను అనుకోకుండా జైలు పాలు కావాల్సి వస్తుంది. అసలు బాబీ జైలుకు ఎందుకు వెళ్ళాడు? అతనిపై కేసు పెట్టిన ఆ యువతి ఎవరు? అనే ఆసక్తికర అంశాలు తెలియాలంటే సినిమా చూడాల్సిందే. ఇక ఈ చిత్రంలో బాబీ డియోల్‌తో పాటు సన్యా మల్హోత్రా, సబా ఆజాద్ మరియు సప్నా పబ్బి కీలక పాత్రల్లో మెరుస్తున్నారు. ఈ సినిమాకు అనురాగ్ కశ్యప్ దర్శకత్వం వహిస్తుండగా.. నిఖిల్ ద్వివేది మరియు అనురాగ్ కశ్యప్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. అన్ని హంగులతో, హై వోల్టేజ్ డ్రామాతో రూపొందుతున్న ఈ చిత్రం 2026, జూన్ 5న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో సందడి చేయనుంది. బాబీ డియోల్ కొత్త మేకోవర్ చూస్తుంటే ఈ సినిమా ప్రేక్షకులకు సరికొత్త అనుభూతిని పంచడం ఖాయంగా కనిపిస్తోంది.

# ఇష్టం లేకున్నా ఆ సినిమాలో నటించా.. హీరో వేణు

1999లో స్వయం వరం అనే సినిమాతో ఇండస్ట్రీలోకి అడుగుపెట్టాడు తొట్టెంపూడి వేణు. మొదటి సినిమాతోనే మంచి సాలిడ్ హిట్ అందుకున్నాడు. హీరో గానూ ఫుల్ మార్కులు కొట్టేశాడు. ఆ తర్వాత కూడా మనసుపడ్డాను కానీ, చిరునవ్వుతో, వీడెక్కడి మొగుడండి?, హనుమాన్ జంక్షన్, కళ్యాణ రాముడు, పెళ్ళాం ఊరెళితే, ఖుషీ ఖుషీగా, చెప్పవే చిరుగాలి, సదా మీ సేవలో, అల్లరే అల్లరి, బహుమతి, గోపి గోపిక గోదావరి ఇలా పలు హిట్ సినిమాల్లో నటించాడు వేణు. రాజేంద్రప్రసాద్ తరహాలోనే కామెడీ హీరోగా తెలుగు ఆడియెన్స్ కు బాగా చేరువయ్యాడు. ఓ వైపు హీరోగా సినిమాలు చేస్తూనే వెంకటేష్ చింతకాలయ రవి, ఎన్టీఆర్ దమ్ము లాంటి సినిమాల్లో సహాయక నటుడిగానూ మెప్పించాడు వేణు. అయితే 2013 తర్వాత ఇండస్ట్రీకి పూర్తిగా దూరమైపోయాడు వేణు. చేసిన సినిమాలన్నీ ఫెయిల్ అవ్వడంతో కొద్దిగా గ్యాప్ తీసుకున్నాడు. అయితే 2022లో రామారావు ఆన్ డ్యూటీ సినిమాతో రీ ఎంట్రీ ఇచ్చాడీ ట్యాలెంటెడ్ హీరో. మాస్ మహారాజా రవితేజ హీరోగా నటించిన ఈ సినిమాలో ఆయన సీఐ మురళి అనే పోలీస్ ఆఫీసర్ పాత్రలో కనిపించాడు. సినిమాలో వేణుకు స్క్రీన్ స్పేస్ బాగానే దక్కినప్పటికీ రిజల్ట్ మాత్రం దెబ్బేసింది. రామారావు ఆన్ డ్యూటీ సినిమా బాక్సాఫీస్ వద్ద ఘోర పరాజయాన్ని చవిచూసింది. దీంతో తన రీఎంట్రీ ఘనంగా ప్రారంభించాలనుకున్న వేణు బాగా నిరాశ చెందాడు. అయితే రామారావు ఆన్ డ్యూటీ సినిమాపై ఓ ఇంటర్వ్యూలో ఆసక్తికర కామెంట్స్ చేశాడు వేణు తొట్టెంపూడి. ఆ చిత్ర దర్శకుడు, నిర్మాత తనను ఇబ్బంది పెట్టడం వల్లే తనకు ఇష్టం లేకపోయినా, మొహమాటానికి పోయి ఆ పాత్ర చేయాల్సి వచ్చిందని షాకింగ్ విషయం బయట పెట్టాడు' నిజానికి నేను చాలా కాలం తర్వాత వెండితెరపైకి వస్తున్నప్పుడు చాలా బెటర్ క్యారెక్టర్‌తో రావాలని ప్లాన్ చేసుకున్నాను. కానీ రామారావు ఆన్ డ్యూటీ సినిమా దర్శకుడు, నిర్మాత నన్ను తీవ్రంగా పెట్టారు. నాకు ఆ పాత్ర చేయడం అస్సలు ఇష్టం లేదు. అయినా కేవలం మొహమాటానికి పోయి ఓకే అనాల్సి వచ్చింది. ఒక్కోసారి ఇండస్ట్రీలో ఇలాంటి మొహమాటాల వల్ల సినిమాలు చేయాల్సి వస్తుంది. మూవీ సక్సెస్ అయితే ఒకే. ఫలితం తేడా కొడితే కెరీర్ మళ్లీ వెనక్కి అడుగు వేస్తుంది' అని వేణు చెప్పుకొచ్చారు. ప్రస్తుతం ఈ కామెంట్స్ నెట్టింట వైరల్ గా మారాయి.





# 'పదేళ్లలో 55 ట్రాన్స్‌ఫర్స్'.. ఆసక్తిగా టీజర్

టాలీవుడ్ హీరో వడ్డే నవీన్ రీ ఎంట్రీ ఇస్తోన్న లేటేస్ట్ మూవీ ట్రాన్స్‌ఫర్ త్రిమూర్తులు. అప్పట్లో పెళ్లి, మనసిచ్చి చూడు లాంటి సూపర్ హిట్స్ అందుకున్న వడ్డే నవీన్ కొన్నేళ్ల తర్వాత కనుమరుగైపోయాడు. మళ్లీ గ్రాండ్‌గా రీ ఎంట్రీ ఇస్తున్నాడు. దాదాపు పదేళ్ల విరామం హీరోగా మళ్లీ ప్రేక్షకుల ముందుకొస్తున్నారు. తాజాగా ఈ మూవీ టీజర్ రిలీజ్ చేశారు మేకర్స్. ఈ సినిమాకు కమల్‌తేజ్ దర్శకత్వం వహిస్తున్నారు. ఈ సినిమాలో రాశీసింగ్ హీరోయిన్‌గా కనిపించనుంది. తాజాగా రిలీజైన టీజర్ చూస్తుంటే ఓ కానిస్టేబుల్ స్టోరీగా ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నట్లు తెలుస్తోంది. ఎవరి మాట వినని రెబల్ కానిస్టేబుల్‌గా పాత్రలో వడ్డే నవీన్ కనిపించనున్నట్లు టీజర్ చూస్తుంటే అర్థమవుతోంది. ఈ మూవీ జూన్ 19న ప్రేక్షకుల ముందుకు రానుంది.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s SAI KRISHNA PUBLICATIONS, Owned by M/s SAI KRISHNA PUBLICATIONS, Printed at – Sree Seshasai Enterprises, Plot No.98/1, Co-operative Industrial Estate, IDA Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri District, Telangana. Published at H.No.3-5-182, Kotagally, Ushaprasad Multiplex back side, Nizambad District-503001, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2010/35558 Phone No. 9440231967